


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 01-09-2019 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 307 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మానవ మనుగడకు ప్రధానం

# పర్యావరణ పరిరక్షణ



- పర్యావరణం బాగుంటేనే మనం బాగుంటాం
- ప్రతీ మొక్కా భూమికి మేలుచేస్తుంది
- అందరూ తోడుగా నిలవాలని కోరుతున్నా
- దశల వారిగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తాం
- 70వ వన మహోత్సవ కార్యక్రమంలో సీఎం జగన్

**అందుకే అశోకుడు గొప్ప చక్రవర్తి అయ్యాడు**

మనం నాటే ప్రతి మొక్కభూమాతకు మేలు చేస్తుంది. మనం పెంచే ప్రతి చెట్టు తరువాతి తరానికి కూడా వీటి ఫలాలను ఇస్తుంది. మామూలుగా మనిషి బతకాలంటే ఆక్సిజన్ తరువాయి 2లో..



గుంటూరుః పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమౌతుంది. 70వ వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం జగన్ శనివారం గుంటూరు జిల్లా డోకిపర్రు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పర్యావరణ రక్షణ కోసం ప్రభుత్వంతో పాటు అదరూ కలిసి రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

నీరు, నేల, నింగి, గాలి వీటంన్నిటిని కూడా కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిది అని పిలుపునిచ్చారు. విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని కోరారు. అడవుల సంఖ్య ఏటేటా తగ్గిపోతుందని, వీటిని పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో అందరూ పాలుపంచుకొని ప్రభుత్వానికి తోడుగా నిలవాలని కోరారు.

## చిన్ననాటి కల సాకారమైంది

- చెర్లోపల్లి సొరంగమార్గం జాతికి అంకితం
- దేశంలోనే రెండో అతిపెద్ద సొరంగ మార్గం
- విద్యుదీకరణ జరిగిన తొలి సొరంగం కూడా ఇదే
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



నెల్లూరు: తన చిన్ననాటి కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా కృష్ణపట్నం-ఓబులవారిపల్లి రైల్వేమార్గాన్ని పరిశీలించారు. రూ.1,000 కోట్లతో 94 కి.మీ భారీ రైలు మార్గాన్ని దక్షిణ మధ్య రైల్వే ఇటీవల నిర్మించింది. చెర్లోపల్లి వద్ద వెలుగొండ కొండల్లో నిర్మించిన 1.8 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని శనివారం ఉపరాష్ట్రపతి జాతికి అంకితమిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెర్లోపల్లి సొరంగమార్గం కోసం ఎంతో కృషి చేశానన్నారు. ఈ సొరంగం దేశంలోనే రెండో అతిపెద్ద సొరంగ మార్గమని ఆయన అన్నారు. తన కల సాకారమైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కొండల్లో రైలు వెళ్తుంటే చూడాలనే చిన్ననాటి కోరిక ఎట్టకేలకు నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా, దేశంలో విద్యుదీకరణ జరిగిన తొలి సొరంగం కూడా ఇదే కావడం గమనార్హం. సొరంగమార్గం వల్ల కృష్ణపట్నం పోర్టు నుంచి ఎగుమతి, దిగుమతులకు సౌలభ్యంగా ఉంటుంది. కార్యక్రమంలో ఏపీ మంత్రి అనిల్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళామణులను స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఉమెన్ ఎక్సలెన్సీ లీడర్‌షిప్ అవార్డులు ప్రదానం
- మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ



విజయవాడ: ఒకప్పుడు ఆడపిల్ల చదువుకోవడం ఇబ్బంది అయితే.. ఇప్పుడు చదువు కుంటున్నప్పుడు పడుతున్న బాధలు ఇబ్బందిగా మారాయని మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేసిన బిల్లులు వారి జీవితాల్లో ఎంతో మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో దూసుకుపోతున్న మహిళలకు వే ఫౌండేషన్ అండ్ ఇండియన్ ఉమెన్ సమ్మిట్ ఆధ్వర్యంలో... ఉమెన్ ఎక్సలెన్సీ లీడర్‌షిప్ అవార్డులు ప్రదానం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి వాసిరెడ్డి పద్మ సహా ఎంపీ చింతా అనురాధ, ఇతర మహిళా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ తరువాయి 2లో..

## రాజధానికి రాజకీయ రంగులొద్దు

- అన్యాయం జరిగితే పోరాటం ఉధృతం చేస్తా
- అవినీతి, అధికార దుర్వినియోగం సహించం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్



గుంటూరు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శనివారం సాయంత్రం తమ పార్టీ ఆఫీసులో రాజధాని ప్రాంత రైతులతో మాట్లాడారు. రాజధానిని మారిస్తే ఊరుకునేది లేదన్న ఆయన.. వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏది కూలగొడదామనే తప్ప.. ఏది నిర్మిద్దామనే దిశగా ఆలోచించడం లేదన్నారు. అధికార పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గత ప్రభుత్వం తప్పు చేస్తే.. విచారణ చేయాలనే గానీ.. రాజధాని నిర్మాణాన్ని ఆపేస్తామంటే సరికాదన్నారు.

వైసీపీ గెలుపుపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాలమో లేదా ఈవీఎంల ఘనతతో వైసీపీ అధికారంలోకి వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ సర్కారు ఇసుకతో ఆడుకుంటోందని, ఇది ప్రమాదకరమని పవన్ హెచ్చరించారు. కౌలు కోసం రాజధాని రైతులు భూములివ్వలేదని, ప్రజలను కన్నీరు పెట్టిస్తే ప్రభుత్వాలకు మనుగడ ఉండదన్నారు. మంత్రి తరువాయి 2లో..

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



తిరుమల: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈవో సింఘాల్ సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 8 వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 24న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబర్ 29న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తామన్నారు. సెప్టెంబర్ 30న శ్రీవారికి పట్టువస్త్రాలు సీఎం జగన్ సమర్పిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో 12 రకాలు, 40 టన్నుల పుష్పాలతో శ్రీవారికి అలంకరిస్తామని, బ్రహ్మోత్సవాలు తరువాయి 2లో..




# ఘనంగా 70వ వనమహోత్సవం

- మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి
- సంవత్సరానికి 20 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం
- జిల్లాలో రాబోయే ఐదేళ్లలో కోటి మొక్కలు లక్ష్యం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడి



విశాఖపట్నంః సంవత్సరానికి 20 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం జరుగు తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. 70వ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఆంధ్రా యూనిర్శిటీలోని డా. వై.వి.యస్. మూర్తి ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ ఆవరణలో మంత్రితో పాటు విఎంఆర్డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు, విశాఖ తూర్పు శాసన సభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు, గాజువాక శాసన సభ్యుడు తిప్పల నాగిరెడ్డి, అనకాపల్లి శాసన సభ్యుడు గుడివాడ అమర్ నాథ్, పాయకరావుపేట శాసన సభ్యుడు గొల్ల బాబూరావు, తదితరులు మొక్కలు నాటారు. అనంతరం డా. వై.వి.యస్. ఆడిటోరియంలో నిర్వహించిన 70వ వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడకు మొక్కలు నాటాలన్నారు. సంవత్సరానికి 20 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. రాబోయే ఐదేళ్లలో ఒక కోటి మొక్కలు నాటాలని అన్నారు. వాటిని తరువాయి 2లో..



వినాయక చవితి సందర్భంగా ప్రజలు అందరు మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడలని కోరుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గం 66వ వర్డ్ లో పార్టీ నాయకులు మరియు అధికారులతో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మాజీ ఎం ఎల్ ఏ విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్ ఛార్జ్.డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ, మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు తదితరులు

# చెరకు బకాయిల విడుదలపై రైతుల హర్షం

రోలుగుంటః మార్చి నెల చెరకు బకాయి చెల్లింపుల విడుదలకు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కృషిపై రోలుగుంట, జె.నాయుడుపాలెం కాటా పరిధిలో రైతులు హర్షం ప్రకటించారు. గడిచిన సీజన్‌లో గోవాడ సుగర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెరకు సరఫరా చేసిన సభ్య రైతులకు ఫిబ్రవరి వరకూ టన్నుకు రూ.2,500 చెల్లించి తర్వాత మార్చి, ఏప్రిల్ నెలల్లో చెరకు సరఫరా చేసిన రైతులకు పేమెంట్ విడుదల చేయలేదు. సమస్యను రైతు నాయకుడు గైరమ్మ సత్యం, పోతల లక్ష్మి శ్రీనివాస్, నక్కా రమణ, కిల్లాడ మాలినాయుడు, కిల్లాడ అచ్చంనాయుడు ఎమ్మెల్యే ధర్మశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఫ్యాక్టరీ ఎండి విక్టర్‌రాజును కలిసి నిధులు విడుదలకు కృషి చేశారు.

# వాలంటీర్ల సర్వే ఆధారంగానే లబ్ధిదారులకు పథకాలు



రోలుగుంటః గ్రామాల్లో వాలంటీర్లు సర్వే ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని, అందుకు స్థానికులు సహకరించాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం జగ్గంపేట గ్రామంలో వాలంటీర్లకు సూచనలు అందజేశారు. వాలంటీర్ల సర్వే రికార్డులను కూడా పరిశీలించి ప్రజలనుంచి సేకరించిన రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత పొందేందుకు, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకునేందుకు వాలంటీర్లకు ఈ సర్వే ఎంతో కీలకమైనదని, ఈ విషయాలను గుర్తెరిగి విధులు నిర్వహించాలని వాలంటీర్లకు సూచించారు.

# మైనింగ్ లీజులు రద్దు చేయాలి




రావికమతంః కళ్యాణపులోవ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో మైనింగ్ లీజులు రద్దు చేయాలని, కళ్యాణపులోవ రిజర్వాయర్‌ను గ్రానైట్ మాఫియా నుండి కాపాడాలని కళ్యాణపులోవ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం కొత్తకోటలో భారీ స్థాయిలో ధర్నా, ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా కళ్యాణపులోవ పరిరక్షణ వేదిక ప్రతినిధి పిఎస్.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కళ్యాణలోవ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో ఇచ్చిన మైనింగ్ లైసెన్సులుగా భేషరతుగా రద్దు చేయాలన్నారు. కళ్యాణపులోవ రిజర్వాయర్‌లో పూడిక తీసే పనులు చేపట్టి రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడాలన్నారు. జులై 18న జెడ్.కొత్తపట్నం ప్రజావిచారణపై వెంటనే నివేదిక సమర్పించాలన్నారు. వెంటనే పైసమస్యలను పరిష్కరించక పోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు వైద్య పరీక్షలు

మాకవరపాలెంః శనివారం మాకవరపాలెం, బూరుగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి శరణ్యగురు తెలిపారు. గర్భిణీలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. ఇదే విధంగా అన్ని గ్రామాల్లో ఉన్న సబ్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాల్లోనూ వైద్య సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. దీంతో పాటు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు కూడా అందజేశారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

నాతవరంః సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గునుపూడి పిహెచ్‌సి వైద్యాధికారి పద్మప్రియ సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాలానుగుణంగా వస్తున్న వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



నర్సీపట్నంః నర్సీపట్నం రోటరీ క్లబ్ శ్రీరామ పెయింట్స్, వృక్షమిత్ర సమితి అప్పన్న రాంబాబు ఆధ్వర్యంలో విత్తనాలతో కూడిన 1,000 మట్టి వినాయక ప్రతిమలు, పండ్ల జాతి మొక్కలు పంపిణీ శనివారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సభ్యులు గత ఐదు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని కొనసాగిందని రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరు ముఖ్య పాత్ర పోషించాలని, అలాగే మొక్కలు నాటి పచ్చదనాన్ని వ్యాపింప చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వూడా సూర్యారావు, సెక్రెటరీ మహేష్, ట్రెజరర్ శ్రీనివాసరావు, పద్మనాభుని రాయుడు, వెలగా నారాయణరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా జనసేన నాయకుల రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను, శ్రీవినాయక వత్రం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గన్నారు. అదే విధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా నర్సీపట్నం నియజోకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం అబీద్‌సెంటర్‌లో శనివారం మట్టి వినాయకుని ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. వినాయక విగ్రహాలతో పాటు వ్రతకల్ప పుస్తకం, పండ్లు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వూడి చక్రవర్తి, గూడెపు తాతబాబు, మోపాడ చిరంజీవి, కొప్పాక కళ్యాణ్, గొలుగొండ మండల నాయకులు చెల్లూరి గుణశేఖర్, నాతవరం మండల నాయకులు గుడివాడ కృష్ణ, మంగళభాస్కర్, నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగంపేటలో విజృంభించిన జ్వరాలు

గొలుగొండః మండలంలో లింగంపేట గ్రామంలో జ్వరాలు విజృంభించాయి. గ్రామంలో ప్రస్తుతం సుమారుగా 60 నుంచి 80 మంది వరకు జ్వరపీడితులు ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే వైద్యశాఖ మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. గ్రామంలో ముగ్గురు పది రోజుల క్రితం డెంగ్యూ జ్వరానికి గురై వైద్యం తీసుకొని గ్రామానికి వచ్చారు. గ్రామానికి చెందిన తోకల సత్యనారాయణ(52) కేజిహెచ్‌లో డెంగ్యూ జ్వరంకి చికిత్స చేయించుకొన్నారు. అలాగే గ్రామానికి చెందిన కోరుప్రోలు అజయ్(19), శీరంరెడ్డి సంగయ్య నాయుడు(39)లు నర్సీపట్నం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో ప్రతి 5 ఇళ్లకు ఒక జ్వర పీడితుడు ఉన్నాడు. గురువారం గ్రామానికి చెందిన మరిశా దుర్గా నితీష్(10) తీవ్ర జ్వరం, జలుబు రావడంతో నర్సీపట్నం ప్రైవేటు వైద్యశాలకు తరలించగా ప్లేట్లెట్స్ కౌంట్ తగ్గిపోవడంతో డెంగ్యూ జ్వరంగా వైద్యులు గుర్తించి చికిత్స చేస్తున్నారు. ఒక వైపు గ్రామంలో గత వారం రోజులుగా పారిశుద్య పనులు జరుగుతున్నప్పటికీ జ్వరాల తీవ్రత మాత్రం ఎక్కడా అదుపులోకి రావడం లేదు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. జ్వరాల తీవ్రత అధికంగా ఉండడం ఒకవైపు, మరో వైపు గ్రామానికి చెందిన బాలింతరాలు లావణ్య గురువారం జ్వరం, అధిక రక్తస్రావంతో మరణించడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వైద్య శాఖ అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

## టీడీపీ సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు



మాకవరపాలెంః తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు కోరారు. శనివారం టీడీపీ మండలాధ్యక్షులు రుత్తల శేషుకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రాపాత్రుడు మాట్లాడుతూ ఓడిపోయామనే నిరుత్సాహం చెందకుండా పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలన్నారు.

రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. నిజమైన కార్యకర్తలు పార్టీకి పని చేస్తున్నారని, అటువంటి కార్యకర్తలకు పార్టీ తరపున బలం చేకూర్చే విధంగా నాయకులు పని చేయాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 4న చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శేషుకుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 4న అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకల సందర్భంగా మాకవరపాలెం మండలం నుంచి బైక్ ర్యాలీపై యువకులు, టీడీపీ నాయకులు, అభిమానులు నర్సీపట్నం చేరుకొని అక్కడ రక్తదాన శిబిరంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అల్లు రామునాయుడు, మండల మాజీ ఉపాధ్యక్షులు ఒబ్బలరెడ్డి వెంకటరమణ, రుత్తల యర్రాపాత్రుడు(రాచపల్లి), సబ్బవరపు వెంకటరమణ, ప్రభాకర్‌రాజు, మండల టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చవితి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

కోటవురట్లః వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి ఎస్సై మధుసూధనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ముందస్తు అనుమతి తీసుకోవడంతో పాటు విగ్రహం సైజు, నిమజ్జనం ఎక్కడ చేస్తారు వంటి వివరాలను తెలియజేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల వివరాలతో పాటు బాణసంచా, విద్యుత్ అలంకరణ వంటి విషయాలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున ఎటువంటి చట్టవ్యతిరేక పనులు చేయకూడదన్నారు. మండపాల వద్ద అశ్లీల నృత్యాలు వేసినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పోలీసుశాఖ ఐపిఎంఎస్ అనే యాప్‌ను రూపొందించిందని, దీని ద్వారా వినాయక ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు వారి ఫోన్ నంబరుతో నమోదు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలలో

# లక్కవరం హైస్కూల్ విద్యార్థికి ద్వితీయస్థానం



చోడవరం : వనం-మనం కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం ఆంధ్రాయూనివర్శిటీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలలో మండలంలోని లక్కవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సి.హెచ్. గిరి వర్ధన్‌కు ద్వితీయస్థానం లభించింది. రాష్ట్ర మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎం.పి, భీశెట్టి సత్యవతి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

# మానవ మనుగడకు ప్రధానం పర్యావరణ పరిరక్షణ

కావాలి. అటువంటి ఆక్సిజన్ ఇచ్చే ఏకైక ప్రాణి ఒక్క చెట్టు మాత్రమే. ఈ సృష్టిలో బ్యాలెన్స్‌గా ఉండాలంటే చెట్లు బలంగా ఎదగాలి. రాష్ట్ర భూభాగంలో 37,258 చదరపు కిలోమీటర్లు ఉంటే ఇందులో 23 శాతం మాత్రమే అడువులు ఉన్నాయి. ఇందులో 13 శాంక్షరీలు, మూడు నేషనల్ పార్కులు, రెండు జులాజికల్ పార్కులు, ఒక టైగర్ రిజర్వ్, ఒక ఎనుగు రిజర్వ్ అడవులు మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇవన్నీ మన రాష్ట్రంలో ఉన్నాయి కదా అని గొప్పగా ఫీల్ కావాలా? లేక మొత్తం భూభాగంలో మూడింతల్లో ఒక భాగం అడవులు ఉండాలని జాతీయ అడవుల విధానం చెబుతున్నప్పుడు 33 శాతం ఉండాల్సిన అడవుల్లో మన రాష్ట్రంలో కేవలం 23 శాతం మాత్రమే ఉన్నాయని భాధపడాలో ఆలోచించుకోవాలి.అశోకుడి గురించి మనం వింటుంటాం. ఆయన గొప్ప చక్రవర్తి అని విన్నాం. రోడ్డుకు ఇరువైపు చెట్లను నాటించాడు కాబట్టే అశోకుడు గొప్ప చక్రవర్తి అయ్యాడు. ఆయన నాటించిన చెట్లు వందల సంవత్సరాలు బతికాయి, తరువాత తరాలకు మేలు చేశాయి.

25 కోట్ల మొక్కలు నాటేందుకు శ్రీకారం

పర్యావరణం బాగుంటేనే మనమంతా కూడా బాగుంటాం. వీటిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన రాష్ట్రంలో 2351 వృక్షజాతులు, 1461 జంతు జాతులు ఉన్నాయి. రాష్ట్రంలో కొన్ని జంతువులు, మొక్కలు అంతరించి పోతున్నాయి. మనం డైనోసార్స్ గురించి వింటుంటాం. ఇవి ఇప్పుడు కనిపించడం లేదు. ప్రపంచంలో ఇవాళ పరిస్థితి ఎలా ఉందంటే..పులులు అంతరించిపోతున్నాయి. పులుల సంఖ్య రాష్ట్రంలో కేవలం 48 మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది ఆరు పెరిగాయని సంబరాలు చేసుకుంటున్నాం. ఒక్కసారి ఆలోచన చేయండి. వీటిని గురించి మనం పట్టించుకోవడం మానేస్తే పులులు, సింహాలు ఏవి కూడా ఉండవు. మన రాష్ట్రాన్ని కాపాడుకునే దిశగా అడుగులు వేస్తూ..రాష్ట్రంలో 25 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటిదాకా నాలుగు కోట్ల మొక్కలు నాటాం. ఈ ఒక్క రోజు కోటి మొక్కలు నాటబోతున్నాం. ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటడం కాదు. ప్రతి ఒక్కరు మూడు, నాలుగు మొక్కలు నాటాలి. అప్పుడే మన రాష్ట్రాన్ని కాపాడుకోగలుతామని గుర్తు ఎరగాలి. రాష్ట్రంలో గ్రామ వాలంటీర్ల ద్వారా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నాం. గ్రామ వాలంటీర్ల చేత మొక్కల పెంపకం నాటే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. నీడనిచ్చే మొక్కలు, టేకు మొక్కలు, ఎర్రచందనం మొక్కలు 12 కోట్లు మొక్కలు నాటేందుకు అటవీ శాఖ సిద్ధంగా ఉంది.

# ఘనంగా 70వ వనమహోత్సవం

సంరక్షించే బాద్యత కూడా తీసుకోవాలన్నారు. వర్షాలు పడాలంటే చెట్లు ఉండాలని చెప్పారు. రాబోయే తరానికి మంచి వాతావరణాన్ని కల్పించాలని చెప్పారు. నెలలో ఒక రోజు మొక్కలు నాటడానికి కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విఎంఆర్డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలను వాటిని సంరక్షించే బాధ్యతా తీసుకోవాలని చెప్పారు. ప్రకృతి గొప్పదని, దానిని ఆస్వాదించాలని, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు.

అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డా. బి.వి సత్యవతి మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి చెట్లు అవసరమన్నారు. ఒక చెట్టు నరికితే దాని స్థానంలో రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. వివిధ కంపెనీల నుండి వచ్చే రసాయనాలు నియంత్రించి ఆక్సిజన్ కావాలంటే మొక్కలు ఎక్కువగా నాటాలన్నారు. సముద్ర తీరాన మాన్ గ్రూప్ మొక్కలు నాటాలని చెప్పారు. పాయకరావుపేట శాసన సభ్యుడు గొల్లబాబూరావు మాట్లాడుతూ మానవాళి మనుగడకు, కాలుష్య నివారణకు మొక్కలు అవసరమన్నారు. వర్షాలు రావాలంటే అడవులు ఉండాలని చెప్పారు.

గాజువాక శాసన సభ్యుడు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నంలో కాలుష్యం ఎక్కువగా ఉందని, దానిని నివారించాలంటే మొక్కలు అవసరమన్నారు.

అనకాపల్లి శాసన సభ్యుడు గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని తెలిపారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వనరులను వినియోగించుకొని రాబోయే తరాల వారికి అందించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలని తెలిపారు. అంతకు ముందు జ్యోతి వెలగించి కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం వనం-మనం ప్రతిజ్ఞ చేశారు. డ్రాయింగ్, క్విజ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంసా పత్రాలు జ్ఞాపికలు ఆయన అందజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రతిష్ట, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రాహుల్ పాండే, డిఎఫ్ఒ లు సెల్వం, సూర్యనారాయణ, జ్యోతి, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు యజ్జల ప్రేమ్ బాబు, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మాట్లాడుతూ.. ప్రతి మహిళ చిన్నప్పటి నుంచి తన లక్ష్యాన్ని సాధించాలనే తపనతోనే జీవిస్తుందన్నారు. మహిళలు ముందుకు వెళ్ళడానికి అనేక అవకాశాలు ఉన్నా కూడా.. ముందుకు వెళ్ళే క్రమంలో అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వివిధ కారణాల వల్ల వెనుకబడిన వారిని ముందుకు తీసుకువెళ్ళడానికే రిజర్వేషన్లు ఉన్నాయి. మహిళా రిజర్వేషన్ కూడా ఒక భాగమే. అయితే మహిళా సాధికారతకై ఉద్దేశించిన రిజర్వేషన్ బిల్లు ఆమోదం పడుతుందో తెలియదు. తమ తమ రంగాల్లో చెరగని ముద్ర వేస్తున్న మరింత మంది మహిళలను గుర్తించడం సవాలుతో కూడుకున్న పనే. వే ఫౌండేషన్ వంటి అనేక సంస్థలు మరిన్ని ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఇలాంటి కార్యక్రమాలు పెరగాల్సిన ఆవశ్మకత ఉంది అని వ్యాఖ్యానించారు.

# రాజధానికి రాజకీయ రంగులొద్దు

బొత్స సత్యనారాయణ అమరావతిని ఇక్కడ వద్దంటున్నారంటే... ప్రధాని మోదీని, అమిత్‌షాను వ్యతిరేకిస్తున్నట్టేని చెప్పారు. ఫోక్స్‌వ్యాగన్ కేసులను బొత్స గుర్తుంచుకోవాలని, రాజధానికి అన్యాయం జరిగితే మోదీ, అమిత్‌షా దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రాజధానిని మార్చాలని చూస్తే పోరాటం ఉధృతం చేస్తామని, రాజధానిలో రైతులు భూములను అమ్ముకోవద్దని పవన్ సూచించారు.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. వైసీపీ ప్రభుత్వం విధ్వంసంపైనే దృష్టి సారిస్తోంది. ప్రజల ఆస్తులను ఇష్టానుసారంగా వాడుకుంటామంటే ఊరుకోం. రాజధానికి రాజకీయ, కుల రంగులు పులమడం సరికాదు. అసైన్డ్ భూముల రైతులకు టీడీపీ హయాంలో న్యాయం జరగలేదు. ఎల్‌అండ్‌టీ సైట్‌లో ఏడువేలమంది కార్మికులు పనిచేశారు. ఆ ప్రాంతం కిటకిటలాడిపోయేది, ఇప్పుడు వారంతా సర్దుకుపోతున్నారు. ఇలాంటి పరిణామాలతో ఎవరికి నష్టం, రాష్ట్రం దెబ్బతింటుంది అని పవన్ హెచ్చరించారు. కాలం గొప్పదనమో, ఈవీఎం గొప్పదనమో నాకు తెలీదు గానీ.. వైఎస్‌ఆర్సీపీకి 151 సీట్లొచ్చాయంటూ పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజధానిని అమరావతి నుంచి ఎక్కడికీ వెళ్లదన్న పవన్.. రాబోయే తరాల భవిష్యత్తుతో వైఎస్‌ఆర్సీపీ నాయకులు ఆడుకుంటున్నారని విమర్శించారు. రైతులు కౌలు కోసం భూములు ఇవ్వలేదు. రాజధాని కోసం త్యాగం చేశారు. రాజధాని నిర్మాణాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. వైఎస్‌ఆర్సీపీ నాయకులు ఆచితూచి మాట్లాడాలని జనసేనాని సూచించారు. కాలం ఎప్పుడూ ఒకరి వైపే ఉండదని, అధికారం ఎప్పుడూ ఒకరికే ఉండదన్నారు.

రాజధాని ప్రాంత రైతులకు అన్యాయం జరుగుతుంటే మాత్రం చూస్తూ ఊరుకోనని పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి అనేది మన ఆత్మ గౌరవం. రైతులను ఇబ్బంది పెట్టే పని ఎవరు చేసినా.. రైతులకు మేం అండగా ఉంటాం. మీరు ఓట్లు వేసినా వేయకపోయినా.. ఇది నా రాష్ట్రం, మీరు నా వాళ్లనే ఉద్దేశంతోనే పని చేస్తున్నాను. పులివెందులో రాజధాని పెట్టుకుంటాం, విజయనగరంలో రాజధాని పెట్టుకుంటామంటే కుదరదని జనసేనాని వ్యాఖ్యానించారు. అమరావతిని రాజధానిగా కాదంటున్నారంటే.. మోదీని, అమిత్ షాను వ్యతిరేకిస్తున్నట్టే. ఆ ఫోక్స్ వ్యాగన్ కేసు ఏదో ఉన్నట్టుంది అనుకుంటా అని బొత్సను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పెద్దలతో నాకు పరిచయాలు ఉన్నా.. ఇప్పటి వరకూ వ్యక్తిగతంగా వాటిని వాడలేదు. రాజధానికి ఇబ్బంది కలుగుతుంటే మాత్రం.. మోదీని, అమిత్ షాను కలుస్తాను. జగన్ ఇదే ధోరణిలో ఉంటే కచ్చితంగా కేంద్ర పెద్దలను కలుస్తా. రైతులెవరూ భూములను అమ్ముకోవద్దని పవన్ సూచించారు. మంత్రి బొత్స సత్యనారాయణకు పవన్ కళ్యాణ్ కీలక సూచనలు చేశారు. బొత్స పెద్దరికం నిలబెట్టుకోవాలన్నారు. బొత్స గారూ మీరు జగన్ రెడ్డి మాయలో పడొద్దు. విధ్వంసకర వార్తలను ప్రకటించొద్దు. జగన్ కుటుంబీకులెవరూ ఇలాంటి వార్తలను ప్రకటించరు. బొత్స ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా పని చేశారు. ఈ ప్రభుత్వంలోనూ ఆయన సీఎం కావొచ్చేమో. సీఎంగా పని చేయాలనేది ఆయన కల. అలాంటి వ్యక్తి ఇలా మాట్లాడటం తగదు అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. అవినీతి, అధికార దుర్వినియోగాన్ని మోదీ సహించరు. 2019లో ఏదో జరిగిపోయింది. మేం ఏం చేసినా చెల్లిపోతుందనుకుంటే.. వైఎస్‌ఆర్సీపీ మీద ఓ కన్నుందనే విషయం మర్చిపోవద్దు. బొత్సా గారూ జాగ్రత్త.. అని పవన్ తన ప్రసంగాన్ని ముగించారు.

# శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

నిర్వహించే 9 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు ప్రొటోకాల్ పరిధిలోని వ్యక్తులకే పరిమితమని సింఘాల్ చెప్పారు.

బ్రహ్మోత్సవాలకు 4,200 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్తగా ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లను రప్పిస్తాం. మాడ వీధుల్లో 280 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. రూ.15.57 కోట్లతో మరో 1500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు 7.5 కోట్లతో ఇంజినీరింగ్ పనులు చేస్తున్నాం. గరుడసేవ రోజున ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలను అనుమతించం. గరుడ సేవ రోజు ఆర్టీసీ 3వేల ట్రిప్పులను నడుపుతుంది. భక్తుల సౌకర్యార్థం 37 ప్రాంతాలలో ఎల్‌ఈడీ స్క్రీన్ల ఏర్పాటు చేస్తున్నాం అని సింఘాల్

# గీతం ప్రాంగణ నియామకాలలో విద్యార్థుల సత్తా

## టిసిఎస్ కు 370 మంది విద్యార్థుల ఎంపిక



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు సత్తాను చాటుతున్నారు. ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) విద్యార్థులకు జాతీయ స్థాయిలో టిసిఎస్ నింజా పేరిట ఉద్యోగ అర్హత పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి గత కొద్దిరోజులుగా దశల వారీగా రాత పరీక్షలను, మౌఖిక పరీక్షలను ప్రాంగణ నియామకాలను జరిపి ఎంపిక చేసింది. ఈ ఎంపికలో గీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మొత్తం 370 మంది నియమితులైనట్లు ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ శనివారం తెలిపారు. మరికొందరు విద్యార్థులను టిసిఎస్ డిజిటల్‌కు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. గీతం విద్యార్థుల ప్రతిభను టిసిఎస్ సంస్థ ఉపాధ్యక్షుడు రాజన్న ప్రత్యేకంగా అభినందించారని ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.

***600 దాటిన గీతం ప్రాంగణనియామకాలు :***

టిసిఎస్ ఎంపికతో గీతంలో ఈ ఏడాది ప్రారంభంలోనే ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల సంఖ్య 600 మైలు రాయిని దాటింది. గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని ముఖ్యంగా నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గురుమూర్తి గంగాధరన్ పేర్కొన్నారు.

కాగా ప్రాంగణ నియామకాలలో టిసిఎస్‌కు ఎంపికైన విద్యార్థులను గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ అభినందించారు. రానున్న ప్రాంగణ నియామకాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కాగలరన్న ఆశాభావాన్ని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# మానవ హారాలతో స్వచ్ఛభారత్ పక్షోత్సవాల ముగింపు



విశాఖపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ధాన్ ఫౌండేషన్ సంయుక్తంగా నగరంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ పక్షోత్సవాలను శనివారం మానవ హారాలతో ముగింపు చేయడం జరిగింది. గత పదిహేను రోజులు ఐదు పొదుపు సంఘాల సమాఖ్యలలో 75 ప్రాంతాలలో ర్యాలీలు, ప్రతిజ్ఞలు, ఇంటింటికి కరపత్రం పంపిణీ, సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అవగాహన, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, తడి చెత్తతో ఎరువు తయారీ, కూరగాయల పెంపకం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాలపైన అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. స్వచ్ఛ రధాలు, కియాస్కుల ద్వారా ఈ కార్యక్రమాలలో దాదాపుగా ప్రతిరోజు వెయ్యి మంది వరకు పాల్గొన్నారు. ఈ మొత్తం కార్యక్రమంలో 15 వేల మంది మహిళలు పాల్గొన్నారు. వీరంతా కూడా వారి నివాసం, నివాసప్రాంతం పరిశుభ్రంగా ఉంచటం, స్తానిక జివిఎంసి సిబ్బందికి సహకరించడం చేస్తారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ధాన్ ఫౌండేషన్ ఈ 15 రోజుల కార్యక్రమాన్ని మహిళలోకి తీసుకు వెళ్లడానికి ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా ప్రకాష్ నగర్‌లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు, 6,000 గుడ్డ సంచీలు మీటింగు మరియు మెడికల్ క్యాంపువద్ద హాజరైన వారికి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసినందుకు హెచ్పిసిఎల్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఈ కార్యక్రమానికి సహకరించిన సిబ్బంది, స్వచ్ఛ రధ సారధులకు, ఫోటోగ్రాఫర్లు, సిబ్బంది, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నది.

# బోన్ టీబీ కాన్సర్‌తో స్టాఫ్‌నర్స్ మృతి



అరకులోయ : అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి కిముడు సుశీల స్టాఫ్ నర్స్ అనారోగ్యం (బోన్ టి బి, కాన్సర్)తో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని, చిన్న వయసులోనే తన వ ృత్తిలో ఎంతో అంకితభావంతో పనిచేసేదని, మంచి వర్కర్‌గా ఎందరో అధికారుల మన్ననలు పొందిందని, ఆస్పత్రికి వచ్చే రోగులతో మంచి స్నేహ భావం కలిగి ఉండేదని అలాంటి మంచి వ్యక్తి నేడు కనుమరుగవ్వడం చాలా విచారకరమని సుశీల మృత దేహాన్ని సందర్శించిన యూనియన్ నాయకులు శెట్టి నాగరాజు విచారం వ్యక్తం చేస్తూ , వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ వైద్యాధికారులు, సిబ్బంది తరువున దహన సంస్కరణల ఖర్చు నిమిత్తం 11,000 రూపాయలను సుశీల కుటుంబ సభ్యులకు అందించారు, సుశీలకు రావలసిన బకాయి జీతాలు వచ్చేలాగా చూస్తామని వైద్యాధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె. రవీంద్ర, జి.మురళి, సిబ్బంది అందరూ పాల్గొని నివాళులర్పించారు.

# మొక్కలను స్నేహితులుగా ప్రేమించాలి

## నర్సీపట్నం ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి



నర్సీపట్నం: మొక్కలను స్నేహితులుగా ప్రేమించాలని నర్సీపట్నం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సీపట్నం డిఎఫ్ఒ కార్యాలయంలో జరిగిన 70వ వన మహోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యాలయ ఆవరణలో ఏఎస్పీ, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి.వేణుగోపాలరావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, ఏపిఎఫ్‌డిసి డివిజనల్ మేనేజర్ కృష్ణబాబు, ఇతర అధికారులు మొక్కలను నాటారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వనం-మనం కార్యక్రమంలో భాగంగా హాజరైన అధికారులు, సిబ్బంది,విద్యార్థులు మొక్కలను విరివిగా నాటి ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా పచ్చని హారంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలను నాటాల న్నారు. ముఖ్యంగా విద్యార్థులు మొక్కలను స్నేహితులుగా భావించి మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి.వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70వ వన మహోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి వన మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నా నన్నారు. భూమిపై పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి అధిక సంఖ్యలో చెట్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఏపిఎఫ్‌డిసి డివిజనల్ మేనేజర్ కృష్ణబాబు మాట్లాడుతూ భూగోళమంతా విపరీతమైన కాలుష్యంతో నిండి పోవడం, అడవులన్ని అంతరించి పోవడం వలన వాతావరణంలో పలు మార్పులు సంభవించి సరి అయిన వర్షాలు లేక భూగోళం వేడెక్కిపోతుందనీ, కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు అధిక సంఖ్యలో నాటాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడుకున్నట్లు అవుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలన్నారు. నర్సీపట్నం ఆర్టీసీ డిఎం సూర్యపవన్‌కుమార్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, వీటిని నియంత్రించడానికి అధిక సంఖ్యలో మొక్కలను నాటాలన్నారు. వన మహోత్సవ వేడుకలలో భాగంగా పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు , ఫారెస్ట్ రేంజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై ఎసి కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

- దేవస్థానం సహయ నిర్వహణాధి రూము నందు పాక్షికంగా దెబ్బతిన్న పరికరం
- కార్యాలయాన్ని పరిశీలించిన ఈవో త్రినాధరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రామాలయం ప్రక్కన గల సహాయక కమిషనర్ కార్యాలయంలో ఉన్న మెయిన్ ఆన్ లైన్ సిస్టమ్ సర్వర్ షార్ట్ సర్క్యూట్ అవడంతో సర్వర్ లో మొత్తం వైరింగ్ వ్యవస్థలో మంటలు చెలరేగి ప్రక్కనే గల కర్టెన్ లు అంటుకొని ఏ సి కార్యాలయంలో మంటలు చెలరేగాయి అయితే ఆఫీస్ లో ఎవరూ లేకపోవడం తలుపులు దగ్గరగా వేసి ఉండటంతో పొగ చూరి వేసి కిటికీ ల ద్వారా బయటకు రావడంతో ఉలిక్కి పడ్డ దేవస్థానం సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు.తలుపులు తీసి పొగ ఆవరించుకోవడంతో అయోమయానికి గురి అయ్యారు. అందుబాటులో ఉన్న అగ్ని ప్రమాద నివారణ యంత్రాల సహాయంతో కొంత వరకు మంటలను అదుపు చేయగలిగారు. అంతలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా అదుపుచేశారు.సర్వర్ లో సాంకేతిక లోపం వలన ప్రమాదం సంభవించడంతో విద్యుత్ పరికరాలకు అంటకపోవడం పెద్ద గండం తప్పినట్లయ్యింది. విషయం తెలిసిన వెంటనే హుటాహుటీన అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని దేవస్థానం ఈఓ త్రినాధరావు సందర్శించి ప్రమాద వివరాలను అధికారుల ద్వారా తెలిసికొని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. సర్వర్ మంటలలో కలిపోవడం వల్ల సుమారు 3 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాధమిక సమాచారం. దేవస్థానంలో ఆన్ లైన్ ద్వారా జరిగే సేవలకు సంబంధించి పక్రియలకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ఈ ప్రక్రియలు మాన్యువల్ ద్వారా జరిపి త్వరితగతిన మరమ్మత్తులు పూర్తి చేసి అందుబాటులో కి తెచ్చేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

# భారతీయ సంగీతంపై జాతీయ సదస్సు

## సెప్టెంబర్ 5వరకు ప్రవేశ గడువు పెంపు

ఆంధ్రవిశ్వకళాపరిషత్ : ఏయూ సంగీత విభాగం నిర్వహణలో సెప్టెంబర్ 12వతేదీ నుంచి భారతీయ సంగీతంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు సంగీత విభాగాధిపతి ఆచార్య సరస్వతి విద్యార్థి తెలిపారు. సెప్టెంబరు 5వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ గడువును పొడిగించడం జరిగిందన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనదలచిన వారు సత్వరం తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 6300612480, 8121833551 నంబర్లలో సంప్రదించాలి. వర్క్‌షాప్‌లో సంగీత నాటక అకామడి అవార్డు గ్రహీత డి.రాఘవాచారి, యూనివర్సిటీ ఆఫ్ కేలర ఆచార్యుల బి.పుష్ప, మహువ నంది, డాక్టర్ రామవరపు మాధురి తదితరులు పాల్గొంటారన్నారు. రెండవ రోజున ఉదయం ఆచార్య ఏ.అనూరాధ, ఆచార్య మండపాక శారద, ఆచార్య కె.సరస్వతి విద్యారింథలు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు డి.వి.ఎస్ శాస్త్రిలు ప్రసంగాలు, శిక్షణ ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సంగీతప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ముగిసిన హెచ్పీసీఎల్ స్వచ్ఛతా పక్షోత్సవాలు



విశాఖపట్నం : గత 15 రోజులుగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో పాటిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాల ముగింపోత్సవం శనివారం నాడు పిఠాపురం కాలనీలోని కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. గీతం యూనివర్సిటీ ఉప కులపతి శివరామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన 600 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. సమాజంలో ఎంతో మంది అత్యంత దిగువ తరగతినుండి వచ్చినా, తమ కృఇషి, పట్టుదలలతో అవకాశాలు అందిపుచ్చుకుని ఉన్నతశిఖరాలకు ఎదిగారని, ఎవరూ తమని తాము తక్కువ అంచనా వేసుకోరాదని ఆయన అన్నారు. హెచ్పీసీఎల్ జనరల్ మేనేజర్ కే.నగేష్ మాట్లాడుతూ స్వచ్ఛత పట్ల యువతకున్న నిబద్ధతకు గత 15 రోజులలో వివిధ కార్యక్రమాలలో 4 లక్షలకు పైగా విద్యార్థులు పాలుపంచుకోవడమే నిదర్శనమని కొనియాడారు. వివిధ అంశాలలో రికార్డు సృష్టించిన హెచ్పీసీఎల్ వారికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ప్లాటినం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల ప్రతినిధులు ధృవపత్రాలు అందజేశారు.

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ పోటీలలో గెలుపొందిన పాఠశాలలకు, విద్యార్థులకు బహుమతి ప్రదానంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో తీసిన కొన్ని ఫోటోలను జతపరచు చున్నాము.

# నేడు దుర్గాలమ్మ ఆలయం ఆవరణలో రక్తదాన శిబిరం

సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక దుర్గాలమ్మ ఆలయం ప్రాంగణంలో సెప్టెంబర్ 1వ తేదీన మండల తూర్పు కాపు సంక్షేమ అధ్యక్షుడు సబ్బవరం-1 ఎంపిటిసి కర్రి.బాబు జన్మదినం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం నిర్వహించనున్నట్లు కర్రిబాబు యువసేన నిర్వాహకులు లేకర్లకు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి శ్రీ సాయి మౌనిక ఛారిటబుల్ ట్రస్ట్, కర్రిబాబు యువసేన సంయుక్తంగా ఈ రక్తదాన శిబిరం నిర్వహిం చబడునని తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి. అధీప్ రాజ్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయండి. ప్రాణ దాతలు కండి అని కోరారు.

# ప్రభుత్వ విప్ దాడిశెట్టి రాజా కు వినాయకుని ప్రతిమను అందజేసిన శ్రేష్ఠ విద్యాభవన్



అన్నవరం.... తూ.గో.జిల్లా అన్నవరం శ్రేష్ఠ విద్యాభవన్ ఆద్వర్యంలో మట్డి గణపతి విగ్రహలు పంపిణీ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం శనివారము శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా స్కూలు యాజమాన్యం విద్యార్థులతో కలసి ప్రభుత్వ విప్ దాడిశెట్టి.రాజా కు మట్టి గణపతి ప్రతిమను అందజేసి మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకొందాం అని తెలిపారు.మట్టి గణపతి మహా గణపతి కావున ప్రతీ ఒక్కరు వినాయక చవితి సందర్భంగా మట్టి గణణాధుని పూజించిన పర్యావరణ - పరిరక్షణ ను కాపాడుకోవచ్చును అని శ్రేష్ట స్కూల్ యాజమాన్యం తెలిపారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ వినాయకుని ప్రతిమను పూల కుండీలో కొన్ని మొలకెత్తిన విత్తనాలు మట్టిలో కలపి దాని మీద వినాకుని ప్రతిమను పూజించి నీరు పోసినచో ఆ ప్రతిమ కొన్ని రోజులకు ఆ మట్టిలో కలసిపోయి విత్తనాలు మొలకెత్తుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ వెంకట్రాజు,ప్రిన్సిపల్ సూరిబాబు,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి అన్నవరం గ్రామంలోని స్దానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులకు మరియు గ్రామంలోని ప్రతినిధులకు,పలువురికి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసారు.

# సత్యసాయి విద్యావిహార్ ఆద్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్యసాయి విద్యావిహార్ స్కూల్ కరస్పాండెంట్ హరిప్రసాద్ ఆద్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలు గ్రామంలో విద్యార్థులతో కలసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడు కుందాం అని తెలిపారు.ప్రతీ ఒక్కరు మట్టి గణపతిని ఉపయోగించడం వలన పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడికి వెళ్లాలంటే.. మైళ్ల దూరం నడవాల్సిందే!



అరకులోయ : గిరిజన విద్యార్థుల కోసం ఆనాడు మన రాజ్యాంగంలో ఆనాటి మహనుభావులు, స్వాతంత్ర్య సమరయోధులు రాసింది ఒకటి ఇప్పుడేమో ప్రభుత్వం చేస్తుంది మరొకటి. అందుకే నేడేమో మన గిరిజన చిన్నారులు అక్షరం నేర్చుకోడం కోసం కొన్ని కిలో మీటర్ల దూరం నడుస్తూ ఎండకి, వానకి, చలిలో అనేక ఇబ్బందులు పడుతూ అరకులోయ లోతెరు, గన్నేల పంచాయతీ ఏరియా రోడ్డులో దర్శన మిస్తుంటే అయ్యో చిన్నారులకు మార్గ మధ్యమూలో ఏమి జరుగుతుందో, తమ చిన్నారులు ఉదయమే బడికి వెళ్ళారు, ఎప్పుడు? ఏ వేళకు? ఇంటికి తిరిగి వస్తారో అని దిగులుతో రోజంతా ఎదురు చూస్తుంటే, చూసిన వాళ్ళకు చాల బాధేస్తుంది. మరి ఆనాడు తమ సొంత గ్రామాల్లో పాఠశాలలు ఏత్తేసీనారు మరి తమ సొంత గ్రామాల్లో పాఠశాల తెరిచేదేప్పుడు, తమ చిన్నారులు తమ ఊళ్ళో బడికి వెళ్ళి చదివేదేప్పుడని గిరిజన చిన్నారుల తల్లిదండ్రులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

# వీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలకు మట్టి గణపయ్య ప్రతిమలు తయారీ మరియు ఉచిత పంపిణి



విశాఖపట్నం : వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు,పర్యావరణ హిత ముగా ఉండే విధంగా పూజలు నిర్వహించాలని వీటీమ్ చైర్మన్ వీరుమామ తెలిపారు. గత పదకొండేళ్ళుగా వినా యక చవితికి మట్టి ప్రతిమలు పంచిపెట్టడం చేస్తున్నామని, ఈసారి మట్టి గణపయ్యని చేసే విధానం నేర్పించి, ఆ ప్రతిమని చక్కగా పూజ చేసే విధంగా ఈ కార్యక్రమం చేస్తున్నామని సుమారు వొంద మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని,ఆర్టిస్ట్ పద్మజ గారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మను సోషల్ వెల్ఫేర్ ఎం డి మను పాల్గొని ప్రశంసా పత్రం , వినాయక వ్రత కల్పం, ప్రతిమ అందించారు.

# విజయభాను సంపాదకీయం

## అస్సాం పౌర పట్టిక విడుదల

అస్సాం జాతీయ పౌర పట్టిక తుది ముసాయిదా శనివారం ఉదయం వెలువడనుండటంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా భారీ ఎత్తున కేంద్ర బలగాలను తరలించారు. ఏడాది కిందటి తొలి జాబితాలో దాదాపుగా నలభై లక్షల మందికి చోటు లభించలేదు. అందువల్ల తాజా పౌర పట్టిక పట్ల చాలామందిలో ఆందోళన మొదలైంది. 1951 జనాభా గణన తరువాత మొదటిసారిగా పౌర రిజిష్టర్‌ను తయారుచేశారు. ఇప్పుడు దీనిని సవరిస్తున్నారు. 1951 జాతీయ పౌర పట్టికలో ఉన్నవారికి, వారి వారసులకు ఇబ్బంది ఉండదు. ఇతరులు 1951 నుంచి 1971 మార్చి 24 వరకు అస్సాంలో లేదా దేశంలోని మరేదైనా ప్రాంతంలో నివాసమున్నట్టు ఆధారాలు చూపితే తాజా పౌర పట్టికలో స్థానం పొందుతారు. ఈ జాబితాలో పేరు లేనంత మాత్రాన వెంటనే విదేశీయులుగా గుర్తించడం జరుగదని కేంద్రం స్పష్టం చేసింది. నిర్దిష్ట తేదీలోగా భారత పౌరులై ఉంటే వారు ట్రిబ్యునల్స్‌ను ఆశ్రయించవచ్చు. ప్రభుత్వం ఇందుకోసం వెయ్యి ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తున్నది. ట్రిబ్యునల్‌లో న్యాయం లభించలేదని భావిస్తే హైకోర్టుకు ఆ తరువాత సుప్రీంకోర్టుకు వెళ్ళవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎవరిని నిర్బంధ శిబిరాలకు తరలించబోమని కూడా కేం ద్రం వెల్లడించింది. దేశ పౌరులకు జాబితాలో పేరు లేకపోవడం, అక్రమ చొరబాటుదారుల పేర్లు ఉండటం జరుగకూడదని అస్సాం జాతీయవాదులు అంటున్నారు. నిజంగా పౌరులై ఉండి జాబితాలో పేరు లేకపోతే వారికి న్యాయ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయపక్షాలు న్యాయ సహాయ బృందాలను ఏర్పాటుచేస్తున్నాయి. పౌర పట్టిక తయారు చేయడమనగానే అదొక పరిష్కారంగా భావించకూడదు. పరిష్కార సాధనకు ఈ పట్టిక ఒక ప్రాతిపదిక అవుతుంది. విదేశీయుల తాకిడి మూలంగా తమ అస్తిత్వానికి ముప్పు ఏర్పడుతుండటంతో అఖిల అస్సాం విద్యార్థి సంఘం (ఆసు) ఆధ్వర్యంలో 1979 నుంచి 85 వరకు ఉధృతంగా ఉద్యమం సాగింది. ఈ ఉద్యమంలో వందలాది మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. తప్పనిసరి పరిస్థితుల్లో 1985లో అస్సాం ఒప్పందం కుదుర్చుకున్నా, దానిని అమలుచేయడం పట్ల కేంద్ర పాలకులు ఆసక్తి చూపలేదు. ఆ ఒప్పందం పర్యవసానంగానే సుప్రీంకోర్టు చొరవ మూలంగా ఈ పట్టిక తయారీ జరుగుతున్నది. అయితే ఈ ప్రయత్నంలోనూ రాజకీయపక్షాలు తమ అజెండాలను అమలుచేయాలని ప్రయత్నించడం విచారకరం. ఇంతకాలం బెంగాలీలు, లేదా ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. ఇప్పుడు హిందువుల ఓట్ల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని అస్సామీయులు ఆరోపిస్తున్నారు. అస్సాంలో బీజేపీకి 14 లోక్‌సభ సీట్లు లభించడంలో బెంగాలీ హిందువుల ఓట్లు కీలకమైనవి. బీజేపీ జాతీయస్థాయిలో కూడా పౌర పట్టిక తయారుచేయాలనే విస్తృత అజెండాలో భాగంగా ఈ అస్సాం ప్రక్రియను చూస్తున్నదనీ, బెంగాల్‌లో కూడా మత విభజన తీసుకురావడానికి అస్సాం ప్రయోగం ఉపయోగపడుతుందని ఆరోపణలున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం లభించే బిల్లు ఆమోదం పొందితే అస్సాంలోని బెంగాలీ హిందువులకు ఇబ్బంది ఉండదు. కానీ అస్సామీయులు మాత్రం బెంగాలీల వలసను ఆక్షేపిస్తున్నారు. వారు హిందువులా, ముస్లింలా అనే మతకోణంతో వారికి నిమిత్తం లేదు. ఇది జాతి అస్తిత్వ వేదన తప్ప మతవిద్వేషం కాదు. కానీ బీజేపీ విదేశీయుల్లో హిందువులను వదిలి ముస్లింలనే లక్ష్యంగా చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు విమర్శలు వస్తున్నాయి. విదేశాంగ మంత్రి జయశంకర్ ఇటీవల బంగ్లాదేశ్ వెళ్ళినప్పుడు బంగ్లాదేశీయులను వెనక్కు పం పిస్తారా అనే ప్రశ్న ఎదురైంది. దీనికి ఆయన అది మా ఆంతరంగిక సమస్య అని చెప్పారు. అంటే బంగ్లాదేశ్ ఆందోళన చెందవలసిందేమీ లేదనే అంతరార్థం ఉన్నది. లక్షలాది మందిని వెనుకకు పం పడం అంత సులభం కాదు. అందుకే బీజేపీ సమస్యను పరిష్కరించదని, దీనిని సాగదీసి లబ్ధి పొందుతుందని అస్సాంవాదులు విమర్శిస్తున్నారు. దశాబ్దాల పాటు పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్లనే అస్సాంలో విదేశీయుల సమస్య ఇంత జటిలంగా మారింది. తమ ప్రాంతంలో తామే అల్పసంఖ్యాకులుగా మారే పరిస్థితిని ఏ జాతీ సహించలేదు. వలస వచ్చినవారు మెజారిటీగా మారకపోవచ్చు. కానీ చెప్పుకోదగినంత మేర భూములను, వ్యాపారాలను తమ చేతిలో పెట్టుకొని స్థానికులను శాసించడం కూడా వైషమ్యాలకు దారితీస్తుంది. అస్సాం ఉద్యమం తలెత్తినప్పుడు స్థానికుల మనోభావాలను అర్థం చేసుకొని వెంటనే పరిష్కరించవలసింది. కానీ మొదట దీనిని వేర్పాటు ఉద్యమంగా ప్రచారం చేశారు. ఆ తరువాత నయానా భయాన అణిచివేయడానికి ప్రయత్నించారు. కేంద్ర నాయకులు బలమైన బెంగాలీ లాబీకి వ్యతిరేకంగా వ్యవహరించలేకపోయారు. ఇప్పుడు చాలా ఆలస్యంగా పౌర పట్టిక ఆధారంగా విదేశీయులను గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది. విదేశీయులను గుర్తించడం అనగానే వారిని దేశం నుంచి వెళ్ళగొట్టాలని కాదు.

# విద్యుత్తు సరఫరాలో ఏఇ చేతి వాటం....?

**-అనుమతులులేని 24రేకుల షెడ్‌లకు అక్రమ విధ్యుత్తు సరఫరా...?**

**-వినియోగదారునికి కొమ్ముకాస్తున్న ఏఇ...?**

**-భారీ సొమ్ము చేతులు మారిన వైనం.....?**

**-ప్రభుత్వాదాయానికి గండి...?**



గాజువాక: ఏపిఇపిడిసియల్ విధ్యుత్తు మీటర్లద్వారా సక్రమంగా విధ్యుత్తును సరఫరాచేయవలసిన **అధికారులు విధ్యుత్తు చట్టంలోని లొసుగులను సొమ్ముచేసుకుంటున్నారు. అక్రమమార్గంద్వారా విధ్యుత్తును వినియోగించుకున్నవారికి వత్తాసు పలుకుతూ అక్రమ విధ్యుత్తు వాడకాలకు తెరలేపుతూ కాసులకక్కుర్తితో ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండికొడుతున్నారు. ఫిర్యాదులు అందిన.... అంతా..... సక్రమమేనని మసిపూసి మారేడుకాయనిచేస్తూ, దీపం ఉండగానే ఇల్లుచక్కబెట్టుకుంటున్నారు. అక్రమాలకు తెరలేపుతూ నాలుగురాళ్ళు వెనుకేసుకుంటున్నారు. ఏపిఇపిడిసియల్ పరిధిలోని శ్రీహరిపురం ఉపవిధ్యుత్తు కార్యాలయం కేంధ్రంగా విధ్యుత్తు అధికారి కనుసన్నలలో సాగుతున్న ఈ దందాపై పలువురు విమర్శనబాణాలు సంధిస్తున్నా.... ఏఇ మాత్రం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలలోకి వెళితే.........**ఏపిఇపిడిసియల్ సంస్థ శ్రీహరిపురం విధ్యుత్తు ఉపకార్యాలయం పరిధిలో శ్రీహరిపురం శ్రీనివాసనగర్, కోరమండల్ సంస్థ ప్రహరీ గోడ సమీపంలో ఒక వ్యక్తి అనుమతులేని సుమారు 24షె

డ్‌లను ఇనుపచువ్వలతో ఏర్పాటు చేసారు. వీటిని హెచ్‌పిసియల్ సంస్థలో జరుగుతున్న విస్తరణ పనులలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న స్థానికేతర్లుకు అద్దెకు ఇచ్చారు. అయితే వీటికి విధ్యుత్తు మాత్రం పక్కనే ఉన్న కోళ్ళఫారం నుంచి విధ్యుత్తును తీసుకొని షెడ్‌లకు సరఫరాచేస్తున్నాడు. కేటగిరి-2 విధ్యుత్తు మీటరు ద్వారా ఈ విధ్యుత్తును వినియోగిస్తున్నా, కనీసభద్రత ప్రమాణాలు పాటించడంలేదని, ఒకవేళ విద్యుత్తుఘాతం జరిగితే భారీ ఎత్తున ప్రాణనష్టం జరుగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతా రేకులు, ఇనుప చువ్వలతో నిర్మాణం చేపట్టిన రేకులషెడ్‌లో ఫ్యాన్‌లకు, ట్యూబ్‌లైట్‌లకు విధ్యుత్తును నాచిరకం వైర్లు, తాత్కాలిక పద్దతిలో విద్యుత్తును వినియోగిస్తున్నారు. అంతే కాకుండా పగలు కేటగిరి-2 మీటర్ నుంచి రాత్రులు డోమెస్టిక్ మీటర్‌నుంచి విధ్యుత్తు చౌర్యం జరుగుతుందనివాదన కూడా వినిపిస్తుంది. అయితే ఒకే మీటర్ నుంచి 24 రేకులషెడ్‌లకు విధ్యుత్తు సరఫరా చేయడం చట్టరీత్యానేరమైన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. అదే కాకుండా ఒక డోర్‌నెం.కు చెందిన ఒక విద్యుత్తు మీటర్ నుంచి ఇన్ని షెడ్‌లకు విద్యుత్తు సరఫరా చేయడం కూడా నేరమే అని తెలిసిన విద్యుత్తు ఉపకార్యాలయంఅధికారి చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై బారీమొత్తం చేతులు మారాయని ప్రచారం జోరుగా సాగుతుంది. సాధారణంగా సామాన్యుడు విద్యుత్తును అనధికారంగా వినియోగిస్తే అధికారులు ఆఘమేగాలమీద వచ్చి వారికి జరిమానాలు విధించమమే కాకుండా విధ్యుత్తును సైతం నిలిపివేసే సంధర్భాలు కోకొళ్ళలు...కాని ఈ విషయంలో అక్రమ విద్యుత్తు చౌర్యం జరుగుతున్న ఎందుకు ఏఇ పట్టించుకోవడం లేదనేది ప్రశ్న. అంతేకాకుండా ఈ షెడ్‌లలో నివాసం ఉంటున్న తలకు 15వందల రుపాయల చొప్పున ఒకొక్క షెడ్‌లో సుమారు 15మంది ఉంటే సుమారు 24షెడ్‌లలో ఉన్న 300మందికి గుత్తేదారుడు షెడ్‌లను నిర్మించిన వ్యక్తికి మూడునుంచి నాలుగు లక్షలను చెల్లిస్తున్నాడు. ఇంతభారీ మొత్తంలో చేతులు మారుతున్న సొమ్ములో వాటాలు పొందడం వలనే విద్యుత్తు అధికారి అత్యుత్సాహం చూపుతున్నాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. విధ్యుత్తు మీటర్లను ఏర్పాటు చేసి సక్రమంగా విధ్యుత్తును సరఫరా చేస్తే ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఆదాయం వస్తుంది. అంతేకాకుండా ప్రమాదాలను కూడా నివారించడానికి వీలవుతుంది. అయితే ఈ విధ్యుత్తు అధికారి నిర్వాహకం వలన ప్రభుత్వానికి బారీమొత్తంలో ఆదాయానికి గండిపడడమేకాకుండా ప్రమాదానికి కూడా ఆష్కారం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతజరుగుతున్నా పై అధికారులు పట్టించుకోకపోవడంవలనే ఏఇ రెచ్చిపోతున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుర్చికదలకుండా క్రిందిస్థాయి సిబ్బందితో చీకటి ఒప్పందాలకు తెరలేపి నాలుగు రాళ్ళు వెనుకేసుకుంటున్నాడనే అపవాదు కూడా లేకపోలేదు. అసలే ఈ విద్యుత్తు కార్యాలయంలో పరిధిలో అనేక బహుళఅంతస్థులు శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటికి విధ్యుత్తు ట్రాన్సుఫార్మర్‌లు ఏర్పాటులో కూడా చేతివాతం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే నిర్మాణదారుడు చెప్పుకునే పరిస్థితి లేదు ఎందుకంటే ఇది బయటకు పొక్కితే నిర్మాణాలకు విధ్యుత్తు నిలిచిపోతుందని భయం. ఇదే ఆసరాగా తీసుకొని అందినకాడికి దండుకుంటున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికైన పై అధికారులు ఈ అక్రమ విద్యుత్ చౌర్యాన్ని అరికట్టి, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేవిధంగా సక్రమంగా విధ్యుత్తును అందించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురుకోరుతున్నారు. ఇటువంటి చర్యలు జరిగినప్పుడు అనుకోకుండా ఏదైన ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే భాద్యులు ఎవరు అని ప్రశ్నిస్తున్నారు.

***శ్రీహరిపురం ఏ.ఇ. రాముని దీనిపై వివరణ కోరగా....*** *కేటగిరి-2ద్వారా ఎంతవిధ్యుత్తునైన సరఫరా చేసుకోవచ్చునని, ఎంతమందైనా వాడుకోవచ్చునని, అయితే ప్రమాదం జరిగితే మాకు సంబంధం లేదని, మీటర్ కండీషన్‌బట్టి అనుమతులిస్తామని బదులుఇచ్చారు.*

# మట్టి వినాయకుడిని పూజిద్దాం

## పర్యావరణాన్ని కాపాడుకుందాం



మురళీనగర్ : గ్రేటర్ విశాఖ 39వ వార్డ్ నందు 60 అడుగుల రోడ్డు పేస్ట్రీ చెఫ్ దగ్గర మానవ సేవే మాధవ సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీగా మట్టి వినాయక విగ్రహాలు సుమారు 1000 విగ్రహాలు భక్తులకి పంపినీ చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ప్రముఖ ఆధ్యాత్మిక వేత ఎం.వి రాజశేఖర్, 101 జిల్లాలు ఎలక్ట్రో గవర్నర్ పిల్లా అర్జున్ రావు హాజరై వారి చేతుల మీదగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చెయ్యబడింది. సర్వేజనా పౌండేషన్ ఫౌండర్ ఎస్. సన్యాసి రావు, శివాజీ పట్నాయక్, సింహాద్రి అప్పన్న సమితి అధ్యక్షులు ఎస్. నారాయణ స్వామి, మానవసేవ మాధవసేవ గౌరవ అధ్యక్షులు: ఎస్. భాను ప్రకాష్, ప్రెసిడెంట్: ఎస్. రామన్న, సెక్రెటరీ: ఎస్. జయ కృష్ణ, ఎల్. ఆదినారాయణ, ఎల్. వి. సుధాకర్, కె. చంద్రమౌళి, ఎస్. సతీష్ కుమార్, ఎం. కోదండ రావు, పి. వెంకట్రావు, ఎస్ . శ్రావణ్ కుమార్, కె. భవానిశంకర్, శ్రీహర్ష తదితరులు గ్రామస్తులు వివిధ అసోసియేషన్ సభ్యులు మట్టి వినాయక విగ్రహాల పంపినీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జానపద అకాడమీ కమిటీని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి

***ఆంధ్ర ప్రదేశ్ జానపద కళాకారులు సమైక్య రాష్ట్ర కన్వీనర్ దేవిశ్రీ ప్రభుత్వానికి విజ్ఞప్తి***



విశాఖసిటీ : రాష్ట్ర ప్రభుత్వం జానపద అకాడమీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఒక ప్రకటనలో దేవిశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద కళలును రక్షించుకోవాలని ,మన సంస్కృతి సాంప్రదాయాలు వాటి పైనే ఆధారపడి ఉన్నాయని అన్నారు జానపద కళలను కళాకారుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు మన రాష్ట్రంలో జానపద కళలు అంతరించిపోతున్న తరుణం లో వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని అన్నారు తప్పెటగుళ్ళు గంగిరెద్దులాట చెక్కభజన బయట భజన తూర్పు భాగవతం లాంటి కళలు అంతరించిపోతున్న నేపద్యంలో జానపద అకాడమీ వెంటనే ఏర్పాటు చేసి మన పురాతన కళలను తిరిగి బ్రతికించు కోవాలని కోరారు ఈ రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా జానపద అకాడమీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నామని దేవిశ్రీ తెలిపారు గత ప్రభుత్వం ఎన్నికలు దగ్గర ఉన్నందున ఆయా కమిటీలు వేసి చేతులు దులుపు కోయిందని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ కమిటీలు రద్దు చేసిన నేపథ్యంలో తిరిగి వెంటనే జానపద అకాడమీ కమిటీని ఏర్పాటు చేయాలని మన సంపద అయినటువంటి జానపద కళలు తిరిగి బ్రతికించు కోవాలని దేవిశ్రీ తెలిపారు జానపద కళాకారులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు ఇల్లు స్థలాలు రేషన్ కార్డులు అర్హులైన కళాకారులకు పెన్షన్లు జానపద కళాకారులు కుటుంబాలు నుఆదుకోవాలని తెలిపారు జానపద కళాకారుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో ఉచితంగా చదువు చెప్పించాలని దేవిశ్రీ డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి




యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలోని అంబేద్కర్ ఇస్ట్ లు అందరూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం జిల్లాలో వేదారణ్యం పట్నంలో అందరూ చూస్తుండగా కొంతమంది ఉన్మాదులు దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ పరిపాలన అధికారి కార్యాలయం వద్దకు చేరుకొని పరిపాలనాధికారి శివరాజ్ మనకు దళిత నాయకులు వినతి పత్రం అందజేశారు.

## రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా, ఆరోగ్యంగా గడపాలి

**- అదనపు కమిషనర్ ఏ.వి.రమణి**



విశాఖపట్నం : రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా ఆరోగ్యంగా గడపాలని జివియంసి అదనపు కమిషనర్ ఏ.వి.రమణి పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో శనివారం రిటైరైన 11 మంది ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విధులను సంతృప్తికరంగా నిర్వహించి రిటైర్ కావడం పట్ల అభినందన తెలిపారు. అదనపు కమిషనర్ విశ్వనాధ సన్యాసి రావు మాట్లాడుతూ జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులు శాలివాహన అధ్యక్షతవహించారు. కార్యక్రమంలో ఇ.ఇ గణేష్‌కుమార్, డి.ఇ మణికుమార్, ఆఫీస్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, మేనేజర్ ముత్యాలరావు, సూపరింటెండెంట్ నరశింగరావు, జివియంసి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పదవివిరమణ గావించిన ప్రధానఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, డి.ఇ కె.పి.సి.హెచ్ శ్రీనివాస్, యుసిడి సూపరింటెండెంట్ వి.శ్రీనివాసరావు, సి.ఓ యుసిడి యు.వి.సూర్య నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.పి.ఎ.ఎస్ ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్ కె.సూర్యనారాయణ, హెచ్.వి.డ్రైవర్ జి.రామక్రిష్ణరాజు, ఎలక్ట్రికల్ హెల్పర్ జి.శేఖర్ పి.హెచ్ వర్కర్లు ఎ.రామయ్యమ్మ, ఎస్.క్రిష్ణ, మజ్దూర్ ఎన్.అప్పలనాయుడులను అదనపు కమిషనర్లు ఏ.వి.రమణి, విశ్వనాధ సన్యాసిరావు సత్కరించారు.

# యువత మేలుకో - ప్రమాదంలో ప్రజా స్వామ్యం



విశాఖ సిటీ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు యువతా మేలుకో ప్రమాదంలో ప్రజాస్వామ్యం అనే అంశంపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ అధికార ప్రతినిధి శివ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు జవాబుదారీతనం గా ఉండాలంటే యువతలో మార్పు రావాలి ప్రశ్నించే తత్వం ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు మన్నెం రెడ్డి సతీష్ కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జనసేన ఉద్యమ పార్టీగా గా పనిచేస్తుందని మరియు ఉత్తరాంధ్ర రాయల సీమ ఆంధ్ర కి జరిగిన అన్యాయం పై యువతరం తూ గళమెత్తి మెత్తు ఒక ఉద్యమ స్వరూపం ఉన్న పార్టీగా తీసుకు వెళ్తా అన్నారు. ప్రభుత్వాలు మారినా నా యువత భవిత లో ఎటువంటి మార్పు లేదు అనగారిన వర్గాల ప్రయోజనాలకు భిన్నంగా ప్రభుత్వ పాలన సాగిస్తున్నారు ఆయన చేయాల్సిన కేంద్రం కూడా వెళ్లిపోయింది ఇటువంటి అంశాలపై యువతలో ఒక మార్పు ఉద్యమ కెరటం లా విశాఖ నుండి ప్రారంభించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మైలపల్లి శ్రీనివాస్, మూవీ శ్రీనివాస్, పంచకర్ల సందీప్, పసుపులేటి ఉషాకిరణ్, శ్రీనివాస్ పట్నాయక్, శివ ప్రసాద్, సురేష్ మరియు జనసేన సైనికులు పాల్గొని కేక్ కట్ చేసినారు

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన సబ్జెక్టులను AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19.
పరీక్ష తేది : ఏప్రిల్/మే, 2020
7842353237, 9014548285

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

లక్ష్మీ విలాస్ బ్యాంక్
47-14-4, ఈశ్వర్ పేరడైజ్, ద్వారకానగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2704870

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన బంగారు నగలపై అప్పు తీసుకున్న ఖాతాదారు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేదీ: 07-09-2019, శనివారం మ॥ 3.30 గం॥లకు బ్యాంకు ఆవరణలో మేనేజర్ మరియు ప్రజల సమక్షంలో బహిరంగ వేలం వేయబడును.

| ఖాతాదారుని పేరు మరియు చిరునామా | అకౌంట్ నెం. | బరువు గ్రాములలో | లోన్ అమౌంట్ |
|---|---|---|---|
| అలమండ లక్ష్మీ, డోర్ నెం:36-99-67/1 కప్పరాడ, కంచరపాలెం, విశాఖపట్నం-530008 | 787.777.35185 | 5.80 | 7,500/- +GST (3%) |

షరతులు నిబంధనలు : (1) వేలము నందు పాల్గొనదలచిన వారు రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు) ధరావత్తు కట్టి వేలములో పాల్గొనవలెను. (2) హెచ్చు పాటదారు, మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. (3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారికి పూచీ లేదు.(4) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియ పరిచినట్లుగా భావించవలెను.(5) అప్పు వసూలు నోటీసు అందని వారు మరియు నోటీసులు తిరస్కరించిన వారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.(6) వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డుతో రావలెను.(7) వేలం ద్వారా వచ్చిన సొమ్మును బాకీ మొత్తము నకు సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుని మిగిలిన బాకీ మొత్తం రాబట్టు కొనబడును.(8) ఇందలి ఖాతాదారులకు ఎవరికైనా మిగతా అప్పు ఉన్నచో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. గమనిక: ఏ విధమైన కారణము చూపకుండనే షరతులు మార్చుకొనుటకు వేలం వాయిదా వేయుటకుగాను, రద్దు చేయుటకు గాను బ్యాంకు మేనేజర్ గార్కి పూర్తి అధికారం కలదు.
తేదీ: 31-08-2019, ప్రదేశం విశాఖపట్నం | సం/-బ్రాంచి మేనేజర్

# ఒక విద్యార్థి-ఒక చెట్టు కార్యక్రమంలో ఇగ్నో

- పర్యావరణ పరిరక్షణ కోసం
భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వశాఖ వినూత్న పథకం
- ప్రతి విద్యార్థి ఒక్కో చెట్టు నాటడం ముఖ్యోద్దేశం
- ఇగ్నో ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు




విశాఖపట్నం : భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ వినూత్నంగా ప్రారంభించిన ఒక విద్యార్థి-ఒక చెట్టు కార్యక్రమంలో ఇగ్నో క్రియాశీలకంగా పాల్గొంటున్నదని ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు తెలియజేశారు. ఈ పథకంలో భాగంగా దేశంలోని వివిధ కళా శాలలు, విశ్వవిద్యా లయాల్లోని విద్యార్థులు తాము విద్యనభ్యసించే సమయంలో విధిగా ఒక్కో మొక్క నాటాలని, వాటిని సంరక్షించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేయాలని ఆయన అన్నారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని వివిధ అధ్యయన కేంద్రాలలోనూ, ప్రాంతీయ కేంద్రం చుట్టు పక్కలా ఇగ్నో విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని,విద్యార్థులు కూడా ఎంతో ఉత్సుకతతో పాల్గొంటూ జయప్రదం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఆవరణలోనూ, ఎల్.బి. కాలనీ లోని గృహసముదాయాల వద్దా కొన్ని మొక్కలు నాటడం జరిగిందనీ, ఇలా నాటిన మొక్కల్ని పరి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. నగరాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, పర్యావరణ సమతుల్యత చెడిపోకుండా కాపాడ డానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయో గపడతాయని, ఈ కార్యక్రమ ఉద్దేశ్యాలు ఎక్కువమందికి చేరేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేలా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇగ్నో సహాయ రిజిస్ట్రారు, శ్రీ ఎల్.పి, రావు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉద్యోగులు మరియు ఇతరులు పాల్గొని పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టి జయప్రదం చేశారు.

# పెన్షన్ సొమ్ము అందుబాటులో ఉంచాలి

బ్యాంకు అధికారులను కోరిన
అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి.కుమార్



కార్యదర్శులకు సూచనలు ఇస్తున్న అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి.కుమార్

అనంతగిరి : మండల కేంద్రంలో ఆదివారం జరగబోయే కార్య దర్శులు పరీక్షా కేంద్రాలకు హెల్ప్ డెస్క్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరి గిందని, దానికి డ్యూటీలు వేసిన విధంగా హాజరు కావాలని కోరారు.అలాగే పింఛన్లు పంపిణీ విషయంలో బ్యాంకు అధికారులు సొమ్ము ను పూర్తి స్థాయిలో ఇవ్వలేదని కార్యదర్శులు ఎంపిడిఓ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన బ్యాంకు అధికారులతో మాట్లాడారు. మండలంలో సుమారు 1.20కోట్లు అవసరం ఉండగా ప్రస్తుతం సుమారు 65 లక్షలు మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని మిగతా సొమ్ము 3వతేదీన ఏర్పాటు చేస్తామని బ్యాంకు అధికారులు చెప్పడంతో ఆయన వీలైనంత త్వరగా ఏర్పాటు చెయ్యాలని మారుమూల గ్రామాలలో సైతం 3వతెదీ లోగా పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు ఈ సమావేశంలో పంచా యతీ కార్యదర్శులు, రామస్వామి, రమణ, పాత్రుడు, ఉమాదేవి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచితంగా 1000 వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద వినాయక చవితిని పురస్క రించుకుని సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు ఉచితంగా 1000 వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు శ్రీ వినాయక బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అధినేత గొంప ముత్యాలనాయుడు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించండి. పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంపై ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

2010 సంవత్సరంలో 200 వినాయక మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ప్రారంభించాను. ప్రతీ సంవత్స రంలా ఈ సంవత్సరం 1000 వినాయక మట్టి విగ్రహాలను ఉచి తంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కావున భక్తులందరూ మట్టి విగ్రహాలను పూజించి కాలుష్య రహిత పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



లక్ష్మీపురంలో వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

చోడవరం : మండలంలోని లక్ష్మిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమలను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. సృజన స్వచ్ఛంధ సంస్థ సభ్యులు, ఉపాధ్యా యులు, పాఠశాల విద్యార్థులచే స్వయంగా మట్టి వినాయక ప్రతి మలను తయారు చేసి వాటిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.బి. ఎస్.శాస్త్రి, సౌజన్య, దేవి, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెవిన్యూ అధికారిగా దయానిధి



శ్రీకాకుళం : జిల్లా రెవిన్యూ అధికారిగా బలివాడ దయానిధి బాధ్యతలను స్వీకరించారు. శనివారం మధ్యాహ్నం 3.30 గంట లకు బాధ్యతలను స్వీకరించారు. బలివాడ దయానిధి గతంలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారిగా, విశాఖపట్నం జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరక్టర్‌గా, రాజమండ్రి గ్యాస్ అథారిటి ఆఫ్ ఇండియా భూ సేకరణ డిప్యూటి కలెక్టర్‌గా వివిధ బాధ్యతలను నిర్వహించారు.

# నేటి నుంచి ఇంటింటా మొబైల్ యాప్‌తో ఓట్లు పరిశీలన




యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో ఉన్న 36 పోలింగ్ బూత్ల లోని బి ఎల్ వో లు వాటర్ కార్డులను ఇంటింటా పరిశీలించనున్నట్లు యానం ఎలక్టోల్ రిజిస్టర్ అధికారి, పరిపాలన అధికారి శివరాజ్ మీన తెలిపారు. ఈ మేరకు స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో శనివారం ఉదయం యానాంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పరిపాలనాధికారి శివరాజ్ మీనా సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న 36 వేల ఐదు వందల యాభై మూడు ఓట్లను బి ఎల్ వో లు. ఎన్ వి ఎస్ పి యాప్ ద్వారా పరిశీలించి మార్పులుచేర్పులు చేయడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు ఎన్ వి ఎస్ వి యాప్ డౌన్లోడ్ చేసుకుని మీ మొబైల్ లో నుంచే వాటర్ కార్డులోని ఫోటోలు, డేట్ అఫ్ బర్త్, పేరు, తండ్రి పేరు తదితర మార్పులు సరి చేసుకోవచ్చని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా నూతన ఓట్ల నమోదు, మార్పులు ధరఖాస్తులు ఈ రిపోర్టు ఎన్నికల శాఖకు చేరుకొని తదనంతరం ఎశ్రీశీకీ వెళుతుందన్నారు. ఆన్‌లైన్‌లోనే మీ యొక్క మార్పులు చేర్పులు సమాచారాన్ని యాప్ ద్వారా అందిస్తున్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సహాయ సహ కారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తాసిల్దర్ రాజెంద్రన్, ఎన్నికల శాఖ అధికారి వంశీ వివిధ పార్టీలకు చెందిన నాయకులు గిడ్ల చంద్రరావు, గుత్తుల రామారావు, భాషా, శ్రీమంతుల శ్రీధర్, మంచాల సత్య సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజక వర్గంలోని ఒక మహిళ గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్నారని సమాచారంతో ఎస్పీ రచన సింగ్ ఆదేశాల మేరకు సిఐ భక్తవత్సలం పోలీస్ సిబ్బందితో కలిసి ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు స్థానిక న్యూ బస్టాండ్ లోని గంజాయి విక్రయిస్తున్న పల్లా వెంకట దుర్గా ను అదుపులోకి తీసుకొని విచారించగా రాజమండ్రికి చెందిన వెంకట దుర్గ గత కొంతకాలంగా విక్రయాలు చేస్తుందని తెలియడంతో అమె వద్ద నుండి మూడు వందల యాభై గ్రాముల గంజాయి రూ 500 వందల నగదు స్వాధీనం చేసుకుని ఈమెను స్థానిక సబ్ మెజిస్ట్రేట్ శివరాజ్ మీనా ముందు హాజరుపరచగా ఏడు రోజుల రిమాండ్ విధించడంతో స్థానిక సబ్ జైల్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# జిల్లాను గ్రీన్ గోదావరిగా మార్చాలి

పొలంగట్లపై ఫలసాయం ఇచ్చే మొక్కల పెంపకానికి ప్రణాళిక
70వ వన మహోత్సవంలో వ్యవసాయ మంత్రి కురసాల కన్నబాబు



కాకినాడ : రాష్ట్రంలో రైతులకు అదనపు ఆదాయం వచ్చే విధంగా పొలంగట్ల పై ఫలసాయాన్ని ఇచ్చే మొక్కల పెంపకానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కురసాల కన్నబాబు సూచించారు. శనివారం 70వ వనమహోత్సవం సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో రైతులు పంట పొలాల గట్లపై కొబ్బరి వంటి ఫల సాయాన్నిఇచ్చే మొక్కలు నాటేవారని, ఇటీవల కాలంలో ఈ పద్ధతి తగ్గుతోందన్నారు. పట్టణ ప్రాంతాల్లో విస్తరణ పేరట మొక్కలను తొలగిస్తున్నారని, ఇటువంటి చర్యలను నివారించడానికి ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలన్నారు. కాకినాడ జిల్లా అంతటా మొక్కలు నాటి, జిల్లాను గ్రీన్ గోదావరిగా రూపొందించాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, ప్రతి ఇంటిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగాచేపట్టాలన్నారు. శాసన సభ్యుడిగా తన పొలంలో వెదురు మొక్కలు పెంచడం పై ప్రాధాన్యతనిస్తున్నానని, దీని ద్వారా మంచి ఆదాయం రావడంతో పాటు ఈ మొక్కలు ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేస్తాయన్నారు. పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత మాట్లాడుతూ వాతావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలన్నారు. జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలను పరిరక్షించకపోతే మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు.

## డెంగ్యూ మరియు వైరల్ జ్వరాలు పై

# జిల్లా వైద్య శాఖ అధికారి పర్యవేక్షణ



భీమునిపట్నం: భీమిలి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలి మండలం, నారాయణ రాజు పేటలో డెంగ్యూ మరియు వైరల్ జ్వరాలు ఉండటం ఆ యొక్క గ్రామంలో జిల్లా వైద్య శాఖ అధికారి వారి పర్యవేక్షణలో అక్కడ జ్వరాలు వ్యాపించి ఉన్న ప్రజలు అందరిని పర్యవేక్షించి, వైద్య సదుపాయాలు మరియు పంచాయితీకి సంబంధిచి పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు తగు చర్యలు తీసుకోమని అక్కడికక్కడే సిబ్బందిని భీమిలి నియోజక వర్గ ఇన్ చార్జ్ ముత్తంశెట్టి మహేష్ ఆదేశించారు. ప్రతి ఒక్క సిబ్బంది కూడా జ్వరాలు తగ్గేంత వరకు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు ద్వారా వ్యాధి సోకకుండా తీసు కోవలసిన జాగ్రత్తలు పై వివరించమని చెప్పారు, ఈ గ్రామంలో డెంగ్యు వ్యాధి సోకినా బాందేవిపురపు సాహితి మరియు కోరాడ గణేష్ లు ఇంటికి వెళ్లి ముత్తంశెట్టి.మహేష్ పరామర్శిం చారు. మంత్రి ఆదేశాలు మేరకు జిల్లా వైద్య శాఖ అధికారి తిరుపతి రావు తన వైద్య సిబ్బంది అందరిని కూడా ప్రతి ఇంటికి వెళ్లి వీరికి సరిపడే మందులు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు సంబంధిత వైద్య అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియో జక వర్గ ఇన్‌ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్ జిల్లా వైద్య శాఖ అధికారి డా.తిరుపతి రావు, జిల్లా మలేరియా అధికారి డా.డి.ఎం. మణి, వైద్య అధికారి ఎం.మల్లికార్జునరావు, విస్తరణ అధికారి రాజ్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్. జి. ఈశ్వర రావు, ఎపిడిమిక్ సెల్ వై. వెంకటేశ్వర రావు, కే.శ్యాం ప్రసాద్. కే. సూర్యనారాయణ( ఎక్స్. సర్పంచ్), కాళ్ళ సత్యం, బోణి బంగారు నాయుడు మరియు ఇతర నాయకులు, వైద్య సిబ్బంది, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

# పెంచిన రైల్వే సర్‌ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాఖపట్నం : సిపిఎంరైల్వే సర్ చార్జీలు పేరుతో రైల్వే ప్రయాణికుల మీద భారీ చార్జీలు మోపేందుకు రైల్వే సిద్ధం చేసింది. నాన్ ఎసి ఒక్కొక టికేట్‌కి రూ.15/-లు, ఎసీ టికేట్‌కు రూ.30/-లు, జిఎస్టి, సర్వీసు చార్జీల పేరుతో ప్రయాణీకులమీద మోత మోగిస్తున్నారు. ఈ చార్జీలు సెప్టెంబర్ 1వ తేదీ నుండి నేరుగా అమలు చేయబోతున్నారు. దీనికి సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఇంటి దగ్గర నుండే ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం 3 సంవత్సరాల క్రితం నుండే రైల్వేశాఖ వినియోగదారులకు అవకాశం ఇచ్చింది. దీనిని ఎక్కువ మంది ప్రయాణీకులు ఇంటర్నెట్ ద్వారా వినియోగించుకుంటున్నారు. ఈ సర్ చార్జీలను గతంలో కేంద్ర ఆర్థికశాఖ భరించేది. నేడు దీనిని భరించలేమని స్వయాన ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారు రైల్వే బోర్డుకు లేఖ వ్రాసారు. ఆగమేఘాల మీద రైల్వేబోర్డు సమావేశమై సర్‌చార్జీలను నేరుగా ప్రయాణీకుల మీద మోపేందుకు సిద్ధపడింది. సెప్టెంబర్ 1వ తేదీ నుండి అమలు చేయబోతున్నారు.

# భీమిలి నియోజకవర్గంలో గల ముఖ్య నాయకులతో సమావేశం



భీమునిపట్నం: రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు భీమిలి క్యాంపు కార్యాలయంలో శనివారం భీమిలి నియోజకవర్గంలో గల ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ గ్రామాల్లో అందుబాటులో ఉండి గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. వ్యాధులు, విష జ్వరాలు పట్ల ప్రజలందరు అప్రమత్తమై ఉండాలని గ్రామాల్లో వైద్యులందరు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని. జిల్లా వైద్య అధికారికి ఆదేశాలిచ్చారు. ముఖ్యంగా నియోజక వర్గంలో అభిరుద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కార్యకర్తలతో చర్చించారు. పద్మనాభం మండలంలో : ఇనాం భూ సమస్య , పాండ్రంగి బ్రిడ్జి (వంతెన), ప్రభుత్వ జూనియర్ కాలేజీ, రెవిడి నుండి ఐనాడ రోడ్ విస్తిరణ, అనంత పద్మభ స్వామి ఘాటు రోడ్డు పనులు, పొట్నూరు నూకాంబిక చెరువు ఎత్తు పోతకుల పథకం, పద్మనాభం నుండి రెడ్డిపల్లి రోడ్డు విస్తరణ, ఆనందపురం మండలం లో బోణి రోడ్డు విస్తరణ, గుడిలోవ దేవాలయ పర్యాటక ప్రాంతం అభివృద్ధి , వేములవలస జంక్షన్ లో మినీ బస్సు కాంప్లెక్స్, శొంట్యాం నుండి ఎన్. హెచ్ రోడ్ వరకు రింగ్ రోడ్డు, పందళపాక నుండి జగన్నాధపురం బి.టి రోడ్డు. జూనియర్ కళాశాల స్థల పరిశీలన మరియు కోల్డ్ స్టోరేజ్.

భీమిలి మున్సిపాలిటీ లో భీమిలి మినీ స్టేడియం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, భీమిలి బీచ్ రక్షణ గోడ (పోలమాంబ గుడినుండి తోటవీధి వరకు), భీమిలి పరిశ్రమ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పటు తగరపువలస రైతు బజార్, భీమిలి ఫిష్ మార్కెట్ అభివృద్ధి, భీమిలి గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి, గోస్తనీ చెక్ డామ్ భీమిలి మండల లో మజ్జివలస గ్రామంలో కల్యాణ మండపం, మంగమారిపేట లో కోల్డ్ స్టోరేజ్, మజ్జివలస నుండి తాటితూరు గ్రామం వరకు రోడ్డు, పద్మనాభం ఆర్ఎన్‌బి రోడ్డు నుండి సింగనబంద వరకు రోడ్డు, చిప్పాడ గ్రామంలో హై స్కూల్ స్థల పరిశీలన, ఉప్పాడలో యు.పి స్కూల్ భవనం. మొదలగు సమస్యల పై మంత్రి స్థానిక నాయకులతో విస్తృతంగా చర్చించారు. జగన్ మోహనరెడ్డి రాష్ట్రంలో లో ప్రతి పేదవానికి ప్రతి సంక్షేమ కార్యక్రమం అందాలని గ్రామ వాలంటీర్స్ నియమించటం జరిగిందని . నాలుగు లక్షల ఉద్యోగాల నియామకాలు పారదర్శంగా, నిష్పక్షపాతంగా జరుగుతాయని, దళారుల మాటలు నమ్మవద్దని చెప్పారు. తమ ప్రభుత్వం వాస్తవ అభివృద్ధిని మాత్రమే చేస్తుందని. చెప్పిందే చేస్తుందని ప్రజలను భ్రమలలో ఉంచడం తమకు చేతకాదని అన్నారు. రేపు సెప్టెంబర్ 2 న కీ.శే. వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా భీమిలి చిన్న బజార్, తగరపువలస జంక్షన్ లో విగ్ర ఆవిష్కరణ జరుగుతాయని, యువత అద్వర్యం లో రక్త దానం, నియోజక వర్గంలో పలు సేవ కార్యక్రమం లో పాల్గొనాలని కార్యకర్తలని కోరారు. ఈ సమా వేశంలో పెద్ద బాబు , వెంకటరావు , గిరిబాబు, రాంబాబు, రఘునాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం డివిజన్లో 58 కేంద్రాల్లో
### సచివాలయ ఉద్యోగ పరీక్షలకు సర్వం సిద్ధం : ఆర్డీవో ఎస్.మల్లిబాబు



ఎద్దాపురం : డివిజన్లో సచివాలయ ఉద్యోగ పరీక్షలకు 58 కేంద్రాలను ఏర్పాటు చేశా మని ఆర్డీవో ఎస్.మల్లిబాబు శనివారం పాత్రికేయుల సమా వేశంలో తెలిపారు. సచివా లయ ఉద్యోగ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. డివిజన్లో 10 మండ లాల్లో 58 కేంద్రాలు ఏర్పాటు చేశామని,13,899 మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.వీటిలో పెద్దాపురంలో 14 కేంద్రాల్లో 2968 మంది అభ్యర్థులు, తుని 15 కేంద్రాల్లో 3761,గండేపల్లి 2 కేంద్రాల్లో 266,జగ్గంపేట 4 కేంద్రాల్లో 1168,కిర్లంపూడి 3 కేంద్రాల్లో 760,కోటనందూరు 4 కేంద్రాల్లో 1464,ప్రత్తిపాడు 5 కేంద్రాల్లో 888,రంగంపేటలో 2 కేంద్రాల్లో 440,తొండంగి 2 కేంద్రాల్లో 440,ఏలేశ్వరం 7 కేంద్రాల్లో 1744 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఆర్డీవో తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసివేయడానికి అదేశాలిచ్చామని తెలిపారు. పరీక్ష కేంద్రాలను అభ్యర్థులు గుర్తించడానికి సైన్ బోర్డులు ఏర్పాటు చేశామని అన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్, గుర్తింపు కార్డు,పెన్ తప్ప వేరే ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోరని తెలిపారు. ఈ పరీక్షలను పారదర్శకతతో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆర్డీవో తెలిపారు. పరీక్ష రాసే దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆర్డీవో తెలిపారు.

## ఆంధ్ర కళాకారుల ఫెడరేషన్ (ఫా) సంచాలకునిగా సన్‌మూర్తి



విశాఖపట్నం : సకల కళాకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్స్ (ఫా) డైరెక్టర్ గా ప్రముఖ తెలుగు రచయిత, నటులు, వక్త, సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో సన్ మూర్తిని డైరెక్టర్ గా ఎంపిక చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రాష్ట్రంలో కళాకారుల సమ స్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, కళా కారుల పింఛను, ఆరోగ్య భీమా తదితర అంశా లను ఈయన ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తారు. అలాగే రాష్ట్రంలో ఫెడరేషన్ కార్యకలాపాలు విస్తరించే దిశలో ప్రతి జిల్లా, నగరం, మండ లాలలో ప్రాంతీయ కమిటీల ఏర్పాటు, గుర్తింపు కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. త్వరలో అమరావతి కేంద్రంగా రాష్ట్ర కార్యాలయం ప్రారంభిస్తామని ఈ సందర్భంగా సన్‌మూర్తి ప్రకటించారు. ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖలో నియామకాల విషయంలో అన్ని ప్రాంతాల వ్యక్తులకు, అన్ని రంగాలవారికి అవకాశం కల్పించే రీతిలో చూడాలన్నారు. లలిత కళల అభివృద్ధికి ప్రభుత్వం తగిన చేయూతనిచ్చి పేద కళా కారులను ఆదుకోవాలని అన్నారు. కళాకారుల సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి చోట స్థానిక కళాకారులకు తగిన అవ కాశాలు కల్పించాలని, మండలానికి ఒక ఆడిటోరియం నిర్మించడం, వృద్ధ కళాకారు లకు పింఛను వంటివి కల్పించడం వంటివి ప్రభుత్వం తక్షణం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కళా కారులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు.

# మట్టివినాయకున్నే పూజిద్దాం

**పర్యావరణహిత వినాయకచవితి జరుపుకుందాం-లారస్ ల్యాబ్స్ వైస్ చైర్మన్ చావా నర్సింహరావు**

**పరవాడలో 11000 మట్టి వినాయకులు పంపిణీ**




పరవాడ : ప్లాస్టిక్ అఫ్ పారిస్ ,వివిదకెమికల్స్ రంగులుతోకూడిన వినాయకుని విగ్రహలు కాకుండా, కేవలం మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహలు వాడుటము ద్వారా పర్యావరణహిత వినాయకుని చవితి అనందంగా జరుపుకుందాము అని లారస్ ల్యాబ్స్ వైస్ చైర్మన్ చావా నర్సింహరావు తెలిపారు. శనివారము పరవాడ,లంకెలపాలెం, అగనంపూడి తథితర ప్రాంతాల్లో లారస్ ల్యాబ్స్ ప్రతినిదులు, ఉద్యోగస్తులు సుమారు 11000మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరము నర్సింహారావు మాట్లడుతూ ప్రతిఓక్కరూ మన పర్యావరణం పట్లచాలా శ్రద్ధ వహించాలనీ,ప్లాస్టిక్ అఫ్ పారిస్, కెమికల్స్ తోకూడిన విగ్రహలును పూజించి నిమజ్జనము చేయడము ద్వారా నీటి వనరులు కలుషితము అవుతాయనీ,తద్వారా వాతావరణంలో పెనుమార్పులు వచ్చి ఉపద్రవాలు సంభవిస్తాయనీ అయన అవేదన వ్యక్తము చేసారు. కావున ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహలును పూజించి పర్యావరణహిత వినాయకుని చవితి జరిపుకుందామనీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యస్.యస్.రావు, బోడేపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పరవాడలో వినాయకుని విగ్రహా లను పరవాడ మాజీ సర్పంచ్ చుక్కరాము నాయుడు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లారస్ ల్యాబ్స్ ఉద్యోగస్తులు పిల్లా జగదీష్ శరత్ కుమార్, చుక్కరవికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించాలి



భీమునిపట్నం: వినాయకచవితి సందర్భంగా భీమిలి జోనల్ కార్యాలయం లో శనివారం సంకల్ప సొసైటీ ద్వారా తగరపువలస మణికంఠ స్వీట్స్ వారు భీమిలి జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు చేతులు మీదుగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు మరియు నీటి కాలుష్యం జరగకుండా మట్టి వినాయక విగ్రహాలకు మాత్రమే పూజలు నిర్వహించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంకల్ప సొసైటీ కో ఆర్డినేటర్ అనిత, జోనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ హెల్ప్ గ్రూప్ వారి ఆర్థిక సహాయం

భీమునిపట్నం : టీచర్స్ హెల్ప్ గ్రూపు ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయలు ఆర్థికసహాయం కిడారి మోహన్ అనే విద్యార్థి కి అందజేశారు. మండలం లోని మామిడి పాలెం లో 5వ తరగతి చదువుతున్న కిడారి మోహన్ అనే విద్యార్థి స ప్రమాదవశాత్తు చేతికి గాయం కావడంతో ఆపరేషన్ చేయించుకునే పరిస్థితిలో లేకపోవడంతో టీచర్ గ్రూపువారిని సాయం అడగడం జరిగింది. అయితే టీచర్స్ హెల్ప్ గ్రూపు వెంటనే స్పందించి విద్యార్థికి ఆపరేషన్ నిమిత్తం 5 వేల రూపాయలు అందజేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీచర్స్ హెల్ప్ గ్రూపు సలహాదారు చెట్టి సింహాచలం ,కంటుబోతు ముత్యాల రావు ,శ్యామలాంబ ,పావని,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి
### పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డి.కె.బాలాజీ


పరీక్షా సమయంలో అప్రమత్తంగా ఉండాలి - పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డికే బాలాజీ

అనంతగిరి : గ్రామ సచివాలయం పోస్టుల నిమిత్తం పరీక్ష జరిగే సమయంలో ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డికే బాలాజీ అన్నారు,. స్త్రీ శక్తి భవనంలో శనివారం ఇన్విజిలేటర్ల కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు 10 గంటల తర్వాత ఎవరిని అనుమతించవద్దని అన్నారు అనంతగిరి లో కేవలం ఉదయం మాత్రమే పరీక్ష ఉందని చెప్పారు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లోనికి అనుమతించవద్దని స్మార్ట్ ఫోన్లు . స్మార్ట వాచీలు వంటివి వాటిని నిశితంగా పరిశీలించాలని అటువంటి వాటిని బయట వదిలేయాలని అభ్య ర్థులకు సూచించాలని పేర్కొన్నారు బయట వదిలిన వస్తువులకు పూర్తి బాధ్యతవారే వహించాలని ఇన్విజిలేటర్లు లేదా సిబ్బందికి ఎటువంటి సంబంధం లేదని ముందే అభ్యర్థులు హెచ్చరించాలని ఆయన ఆయన అన్నారు పరీక్ష కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నట్లుగా ఆయన తెలిపారు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించాలని ఎటువంటి అల్లర్లు జరగకుండా గస్తీ నిర్వహించాలని ఆయన ఆదేశించారు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్షా కేంద్రాల చుట్టూ ప్రక్కల ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని ఆయన అన్నారు సిబ్బంది సైతం ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లోనికి తీసుకెళ్లరాదని దాని వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఇన్విజిలేటర్లకు సూచించారు అభ్యర్థులు హాల్ టికెట్లు పైపేర్లు లేదా ఫోటోలు సక్రమంగా లేకపోయినా ప్రభుత్వం జారీ చేసిన మిగతా గుర్తింపు కార్డులను పరిశీలించి అనుమతించాలని ఆయన సూచించారు

అనంతరం ప్రశ్నాపత్రాలు భద్ర పరచాల్సిన పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు

ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ వెంకట వరప్రసాద్, సిఆర్ఓ, అనంతగిరి ఏటి డబ్ల్యూ సూర్య నారాయణ,మండల ఎడ్యుకేషనల్ అధికారి ఎల్ బి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ
### శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : మొక్కలతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. దుప్పలవలస ఎపి సాంఘీక సంక్షేమ శాఖ గురుకులం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ తొలుత వన మహోత్సవాన్ని కె.ఎం.మున్షి ప్రారంభించారన్నారు. మొక్కలే జీవమని, మానవ మనుగడకు ప్రథామైన కారకమని అన్నారు. ఇప్పటి నుండైనా పర్యావరణాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలని లేదంటే భావి తరాలకు తీరని అన్యాయం చేసినవారం కాగలమని పేర్కొన్నారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మొక్కల పెంపకం, పచ్చదనం కాపాడటానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన సూచించారు. రహదారుల విస్తరణ సమయంలో మొక్కలు విధిగా నాటి పరిరక్షించుకోవాలని రహదారులు, భవనాల శాఖ మంత్రికి సూచించారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కృష్ణ దాస్ మాట్లాడుతూ మొక్కల ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మొక్కల పెంపకాన్ని అలక్ష్యం చేస్తున్నామని అన్నారు. నాటిన మొక్కలు బ్రతికే వరకు శ్రద్ధ వహించాలని కోరారు. మొక్కలు పెద్ద ఎత్తున నాటి జిల్లాను నందన వనం చేయాలని పిలుపునిచ్చారు. శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు మొక్కల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని, కొయ్యాం గ్రామంలో 68 ఎకరాల అటవీ భూమి ఆక్రమణలకు గురి అయ్యిందని, చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కలు పెంపకం చాలా అవసరం అన్నారు. తితిలి తుపానులో లక్షలాది మొక్కలు కూలిపోయాయని అన్నారు. ఈ మొక్కల స్థానంలో మరల మొక్కలు వేసి పచ్చదనం పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లాలో 1.20 కోట్ల మొక్కలు పెంపకానికి లక్ష్యంగా పెట్టుకున్నామని కలెక్టర్ అన్నారు. ఒక వ్యక్తి 5 వందల మొక్కలు పెంచుకుంటే ఉపాధి హామీ పథకం కింద నెలకు రూ.3 వేలు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ భాగస్వాములై మొక్కలను పరిరక్షించుకోవాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.కె.రఘు బాబు, డివిజనల్ అటవీ అధికారి బి.ధనుంజయ రావు, రేంజ్ అధికారులు జె సింధూ, గోపాల నాయుడు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాలపై ఉక్కుపాదం
### 12 టిప్పర్లు - 2 జేసీబీలు సీజ్ - తహశీల్దార్ పద్మావతి





పెద్దాపురం : పెద్దాపురం పరిసర ప్రాంతం అయిన రామేశం పేట గ్రామం వద్ద గల మెట్ట ప్రాంతం వద్ద అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తున్నట్టు వచ్చిన పక్కా సమాచారంతోశుక్రవారం రాత్రి 11గంIIల సమయంలో అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించడానికి వెళ్ళినట్లు తహశీల్దారు, పద్మవతి తెలిపారు. ఆమేతో పాటు, ముగ్గురు కానిస్టేబుళ్ళు, ఆర్.ఐ తేజ, సిబ్బందితో వెళ్ళడం జరిగినది, పరిశీలనలో ఒక ట్రిప్పర్‌కు, సంబందించి అన్ని అనుమతులు ఉండగా, మిగిలిన 12 టిప్పర్లుకు, 2 జే.సి.బిలకు సంబందించి తవ్వుతున్న ప్రదేశానికి ఏ విధమైన అనుమతులు లేవని, ఇది అక్రమ తవ్వకమని, నిర్ధారించి వాహనాలను సీజ్ చేసి, పై అధికారులకు సమాచారం తెలపడం జరిగినదని ఆమె తెలిపారు. అయితే కొండ్రు పార్దుడు అనే వ్యాపారికి 25/8 సర్వేనెంబరులో త్రవ్వకాలకు 7-9-2019 వరకు అనుమతి ఉండగా, ఆ ప్రాంతాన్ని, ఆ ప్రదేశాన్ని కాదని సర్వే.నెం.26/7లో గల ప్రాంతంలో ఏ ఆనుమతులు లేని ప్రదేశంలో ఆక్రమంగా గ్రావెల్, త్రవ్వకాలు జరపడంతో, ఆక్రమ మైనింగ్‌లో గల 12 టిప్పర్లు, 2 జే.సి.బిలను సీజ్ చేసినట్లు, తహశీల్దారు, పద్మవతి తెలిపారు.

ఇదే ప్రాంతంలో 2 రోజులు ముందు జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ నేపద్యంలో అక్రమమైనింగ్ తవ్వకాలపై కఠినచర్యలు తీసుకోనే విధంగా సమా చారం పై అధికారులకు తెలియజేయడం జరిగింది ఆమే తెలిపారు. డ్రయివర్ల యొక్క ఫొన్ నెంబర్లు, టిప్పర్ల నెంబర్లు సేకరించి అధికారులకు ఇవ్వడంజరిగింది. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దారు కృష్ణరావు, ఆర్.ఐ తేజ పాల్గొన్నారు.

## సచివాలయ పరీక్షలకు ముమ్మర ఏర్పాట్లు
### చోడవరం క్లస్టరు పరిధిలో 21 పరీక్షా కేంద్రాలు
### అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి



చోడవరం : గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలు సజావుగా జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు చోడవరం క్లస్టరు ఇన్‌చార్జి, డ్వామా పీ.డీ, ఈ.డి.ఎ. సందీప్ తెలిపారు. స్థానిక విలేఖరులతో శనివారం ఆయన మాట్లాడుతూ చోడవరం క్లస్టరు పరిధిలో మొత్తం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చోడవరం పట్టణంలో 10, రావికమతం 3, బుచ్చియ్యపేట,3,మాడుగులలో 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం జరగబోయే పంచాయతీ కార్యదర్శి(గేడ్-5)పరీక్షకుమొత్తం 21 కేంద్రాలలో 4,930 మంది అభ్యర్దులు పరీక్ష రాయనున్నారన్నారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్దులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

ఒక్కో పరీక్షా కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్, ఛీఫ్ సూపర్‌వైజర్, రూట్ ఆఫీసర్‌తో పాటు ఇన్విజిలేటర్లు ఉంటారని, సుమారు 250 మంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారన్నారు. ఆయా మండలాల తహసీల్దార్లు స్ట్రాంగ్ రూమ్‌లకు ఇన్‌చార్జులుగావ్యవహరిస్తారని, ఎం.పీడీవోలు పర్యవేక్షిస్తారన్నారు. ఉదయం 10 నుంచి 12.30 వరకు పరీక్ష ఉంటుందని, అభ్యర్దులు 9.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. అలాగే అభ్యర్దులు మొబైల్స్, క్యాలిక్‌లేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకురావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పిడీ, ఆంజనేయులు, శ్రీనివాస్, స్థానిక తహసీల్దారు రవికుమార్, ఎం.ఈవో పి.అచ్చుతరావు, ఎస్.ఐ, బి.లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, చోడవరం సి.ఐ- కె.ఈశ్వరరావు.

చోడవరం క్లస్టరు పరిధిలో గల 21 పరీక్షా కేంద్రాల పరిధిలో సోమవారం 144 సెక్షన్ విధించినట్లు చెడవరం సి.ఐ, కె.ఈశ్వరరావు తెలిపారు. పరీక్షల నిర్వహణలో సుమారు 100 మందికిపైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో అన్ని జెరాక్సు సెంటర్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఆరుద్ర రచనలు నేటి తరానికి ఆదర్శం

## -పద్మశ్రీ డా॥కూటికుప్పల సూర్యారావు

విశాఖపట్నం: తెలుగు కవుల్లో ఆరుద్ర ఎనలేని కీర్తినార్జించారని ప్రముఖ వైద్య నిపుణులు పద్మశ్రీ డా॥ కూటికుప్పల సూర్యారావు అన్నారు. సాహితీ పరిశోధకులు, సినీ గేయ రచయిత ఆరుద్ర 94వ జయంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు శనివారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులోని ఆరుద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూటికుప్పల మాట్లాడుతూ ఆధునికాంధ్ర సాహిత్యంపై పరిశోధక గ్రంధం వ్రాయడం ద్వారా ఆరుద్ర గొప్ప పేరు తెచ్చుకొని సాహితీ ప్రపంచంలో తన స్థానం సుస్థిరం చేసుకున్నారని అన్నారు. వికసం గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు మాట్లాడుతూ ఆంధ్ర సాహిత్యానికి అరుదైన గుర్తింపు తెచ్చిన మహాకవి ఆరుద్ర అని అభివర్ణించారు. ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్టు అధ్యక్షురాలు ఎం.రమణీ మాట్లాడుతూ సరళమైన భాష, సమగ్ర సాహిత్యం పేరిట పలు సంపుటాలను రచించిన కవి ఆరుద్ర. తెలుగు సాహితీ లోకానికి చిరస్మరణీయులని చెప్పారు. అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వైకాపా ప్రచార కార్యదర్శి షేక్ అజామ్ అలీ, సినీ నిర్మాత పి.ఎన్.తిలక్, ఎల్.ఐ.సి.డి.ఓ. బొమ్మిడి



సత్యనారాయణ, ప్రముఖ రచయిత్రి చెక్కా రమాదేవి, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్, వైకాపా నాయకులు భాగ్యానంద్, పి.నరేష్, యాంకర్ సత్య తదితరులు పాల్గొని ఆరుద్ర చేసిన సేవలను కొనియాడారు.

# 4న జరిగే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి



గొలుగొండ: మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిం వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 4న నర్సీపట్నంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు కోరారు. శనివారం జోగుంపేట గ్రామంలో టీడీపీ పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యన్న జన్మదినం సందర్భంగా నర్సీపట్నంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుత ప్రస్తుత వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, మాజీ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, సుర్ల బాబ్జి, కొల్లు రాంబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల్ని క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు దీవిస్ లేబరేటరీస్ సిద్ధం - ఎం.డి డాక్టర్ మురళీకృష్ణ



భీమునిపట్నం: గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు కావల్సిసిన అన్ని సౌకర్యాలు కలిప్పించెందుకు దీవిస్ లేబరేటరీస్ సిద్ధంగా వున్నాదని దీవిస్ లేబరేటరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ దివి అన్నారు.శనివారం దీవిస్ పరిసరాలలో ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఎరుసుపేట గ్రామం లో కబాడీ క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనటం ద్వారా శారీరఖ దృడంతో పాటు పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని ప్రస్తుత పరిస్థితులో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు,అనేక మంది క్రీడాకారులు ప్రాచీన క్రీడ అయిన కబాడీ లో ప్రపంచ స్థాయిలో సత్తా చాటారన్నారు.ప్రతీ గ్రామంలో క్రీడల్ని క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు అవసరమైన మౌళిక సధుపాయాల్ని కల్పించేందుకు సహకరిస్తామని అన్నారు.దివీస్ సమీపంలోని గ్రామాల నుండి అనేక మంది క్రీడాకారులను తీర్చిదిద్దుతామని,వీటి కోసం తమ కోర్పరెట్ సామాజిక బాధ్యత నిదులు వెచ్చిస్తామన్నారు. ఈ సందర్భంగా కబాడీ క్రీడాకారులుకు అవసరమైన సుమారు రెండు లక్షల యాబై వేలు విలువ చేసే క్రీడా దుస్తులు ,బూట్లు,యాంకిల్ సాక్సులు అందించారు,ఎగ్జ్క్యుటివ్ డైరెక్టర్ ఎస్ వి రమణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలైన కబాడీ,వాలీబాల్, నెట్ బాల్,లాంటి క్రీడలు నేడు దేశ వ్యాప్తంగా ప్రసిద్ది పొందాయని అయా రంగాల్లో క్రీడా కారులు దేశ రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానం లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా వినాయకచవితి ముందస్తు వేడుకులు నిర్వహించగా వినాయక పూజలో వినియోగించే ఇరవై ఒక రకాలైన పత్రికి సంబంధించిన మొక్కలను సేకరించి దీవిస్ సంజీవిని తోటను ఏర్పాటు చేసి మొదటి మొక్కని సి ఎం డి మురళీకృష్ణ నాటారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ మదుసూదనరావు దివి ,డి జి ఎం.వై ఎస్. కోటేశ్వరరావు, దీవిస్ సి.ఎస్.ఆర్.విభాగం అదికారులు పలు గ్రామల యువత పేపెద్దలు,హాజరై మొక్కలు నాటి వాటి సంరక్షన చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# వినాయకుని పందిళ్ళకు పోలీసుల అనుమతి తప్పనిసరి: ఎస్సై మురళీమోహన్

**- వినాయకుని ప్రతిమకు క్యూ ఆర్ కోడ్ ఇవ్వబడును ఎస్సై మురళీమోహన్**

**- వినాయక నిమజ్జనోత్సవం రూట్ మ్యాప్ ముందుగా పోలీసు వార్కి తెలియజేయాలి**

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం పోలీసు స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో 2వ తేదీ వినాయక చవితి సందర్భంగా ఎస్సై మురళీమోహన్ మాట్లాడుతూ మగ్రామాలలో పలు వీధులలో వినాయకుని పందిళ్లు వేయుటకు ముందస్తుగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని, రహదారులకు అడ్డంగా ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా పందిళ్లు నిర్మించరాదని తెలిపారు. అదేవిధంగా ప్రతీ వినాయకుని ప్రతిమకు పోలీసు వారి క్యూ ఆర్ కోడ్ ఇవ్వడం జరుగుతుంది కావున కమిటీ వారు ఈ కోడ్ ను వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వినాయక ఉత్సవ కమిటీ వారు గణేష్ నిమజ్జనోత్సవ ఊరేగింపు ఏ రూటులో వెళ్లుతున్నది ఎక్కడ నిమజ్జనోత్సవం జరుగుతున్నది అన్న విషయమును పోలీసు వారికి ముందుగా తెలియపరచ వలెనని, ఊరేగింపులో ఎటువంటి అ సాంఘిక కార్యక్రమాలు ఉండకూడదని తెలిపారు.



వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు తప్పనిసరిగా పోలీసు,విద్యుత్,అగ్నిమాపక మరియు పంచాయతీ అధికారుల నుండి అనుమతులు పొందాలని,ఉత్సవ నిర్వాహకులు ఉత్సవాలు నిమిత్తము బలవంతపు వసూళ్లు చేయరాదని,కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలు,ఆదేశాలు మేరకు అనుగుణంగా చేయని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# పాఠశాలకు డిజిటల్ ప్రొజక్టర్ అందజేత




నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలో గల బలిఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ప్రతినిధులు శనివారం రూ.60వేల విలువ చేసే డిజిటల్ ప్రొజెక్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పూడా సూర్యారావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ పాఠశాలకు డిజిటల్ ప్రొజక్టర్ అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మంగీలాల్ మహేష్, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు, రీజినల్ చైర్మన్ బేతిరెడ్డి విజయకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో వైద్య శిబిరం




గొలుగొండ: లింగంపేట గ్రామంలో జ్వరాలు విజృంభించడంతో స్పందించిన గొలుగొండ పిహెచ్‌సి వైద్యులు శనివారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గొలుగొండ వైద్యాధికారి కె.ధనలక్ష్మి 89 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 20 మంది నుండి రక్త పూతలను సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా ప్రతి ఒక్కరు కాచి వడపోసిన తాగునీటినే తాగాలన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్ షాజహాన్, వైసిపి నాయకులు గోలకొండ త్రిమూర్తులు, పరవాడ కవిళేశ్వరరావు, మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ మాణిక్యం, ఏఎన్ఎం లక్ష్మి, అల్లూరి యూత్ సభ్యులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

## డా.మానికి రెడ్డి

కాకినాడ: వినాయక చవితి పర్వదినం సందర్భంగా ధరిత్రి రక్షిత సమితి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు చీమకుర్తి సురేఖ, మురళీ దంపతుల ఆధ్వర్యంలో ఏటా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుతుందని ఆసంస్థ గౌరవ సభ్యులు డా.మానికి రెడ్డి సత్యనారాయణ తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ధరిత్రి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,దీనిలో భాగంగా ఆదిత్య, ప్రగతి, శ్రీచైతన్య ,పిఆర్‌ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల మట్టి విగ్రహాలు విద్యార్థులకు రంగు ,రసాయనాలు లేని మట్టి విగ్రహాలు అందజేసామన్నారు.అలాగే కాకినాడ భానుగుడి సెంటర్‌లో సెప్టెంబర్ 1తేదీ ఉదయం నుండి భారీ ఎత్తున మట్టి విగ్రహాలు,వ్రత కల్ప పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని మానికిరెడ్డి తెలిపారు.ఈ అవకాశం నగర వాసులు అందిపుచ్చుకొని విఘ్నాలు తొలగిపోయేలా చవితి జరుపుకోవాలన్నారు.












## కోరమండల్ ఆధ్వర్యంలో

# మట్టి వినాయక వితరణ

కాకినాడ రూరల్ : పర్యావరణ సంరక్షణలో భాగంగా స్థానిక కోర మండల్ కర్మాగారం యాజమాన్యం వినాయక చవితి సందర్భంగా ఉద్యోగులకు,కాంట్రాక్టు ఉద్యోగులకు యూనిట్ హెడ్ రవికిరణ్ చేతుల మీదుగా మట్టి వినాయకుడి విగ్రహాలు వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు పది సంవత్సరాలుగా మట్టి విగ్రహాలు అందచేస్తున్నామన్నారు,అంతేకాకుండా కర్మాగారం ఆవరణలో జరిగే వినాయక




ఉత్సవాలకు కూడా ప్రతి ఏటా మట్టి విగ్రహాన్నే ప్రతిష్టిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ రవికిరణ్,భద్రతా అధికారి వెంకటేశ్వర రావు,జిఎమ్ హెచ్ఆర్ పద్మనాభం, హెచ్ ఆర్ పి ఎస్ ఎన్ మూర్తి, యూనియన్ ప్రెసిడెంట్ రాజు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు సమస్య తగ్గించాలి: ఆళ్ళ వెంకట గోపాలకృష్ణా రావు



విశాఖపట్నం : తెలుగు రాష్ట్రాల జల వివాధాల చర్చలలో ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడ వలిసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణా రావు అన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా గోదావరి నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఇంజనీర్ల సమావేశం జరగటం శు భసూ చికమని అందులో బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 811 టీఎంసీలు కృష్ణా జలాలు కేటాయించిందని, ఏపీకి 512 టీయం సీలు తెలంగాణకు 299 టీయంసీలు వినియో గించు కునేలా తాత్కలిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని కాపాడవలిసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుందని స్పష్టం చేశారు. ఇతర ప్రాజెక్ట్ లతో పాటు ఉత్తరాంధ్రలో అతిముఖ్యమైన సుజల స్రవంతి పథకానికి సాగునీరు రాక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈ విష యంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి పోలవరం ప్రాజెక్ట్ పనులను ప్రస్తుత పద్దతిలోనే 2021 కల్లా వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమాఖ్య ఉపాధ్యక్షుడు గండి ముసలి నాయుడు మాట్లాడుతూ సమగ్ర నీటి యాజమాన్య సూచికలో ఆంధ్రప్రదేశ్ 74 మార్కులతో దేశంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. కానీ నీరు ప్రగతి పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విజిలెన్స్ విచారణ అని రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంఘాల అధ్యక్షులు పారదర్శకంగా చేసిన పనులకు సంబంధించి 1277 కోట్లు బిల్లులను పెండింగిలో పెట్టిందని, వీటిని ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం విజయ నగరం, విశాఖపట్నం జిల్లాలలో పెండింగ్ లో వున్న 172 కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టారన్నారు. వీటిని వెంటనే విడుదల చేసి నీటి సంఘాల అధ్యక్షలను అప్పులబారి నుండి తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భారత జాతికే సింధూరం

- హెల్తీ నేషన్ ఈజ్ వెల్తీ నేషన్
- నేటి యువతరానికి ఆమె రోల్‌మోడల్
- పనిలో కఠోరసాధన, అంకితభావం ముఖ్యం
- దేశానికి మానవ వనరులు గొప్ప వరాలు
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



హైదరాబాద్ : బ్యాడ్మింటన్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన పివి సింధు భారతజాతికే గర్వకారణమని ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు కొనియాడారు. అలాగే నేటి యువతరానికి ఆమె రోల్‌మోడల్‌గా నిలిచిందని అన్నారు. శనివారం పివి సింధు తన తల్లి దండ్రులతో కలిసి వెంకయ్యనాయుడును నగరం లోని ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా సింధును అభినందించిన వెంకయ్యనాయుడు సింధులాంటి క్రీడాకారులు దేశానికి అవసరమని అన్నారు. వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన మొదటి మహిళా క్రీడాకారిణిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆమె హార్డ్‌వర్క్, అంకితభావం ఎంతోగొప్పవని ప్రశంసించారు. దేశంలోని యువతరానికందరికీ సింధు ఒకస్ఫూర్తిగా నిలిచిందన్నారు. కఠినమైన డైట్, ప్రాక్టీస్, క్రమశిక్షణలే ఆమె తన లక్ష్యాన్ని సాధించడానికి తోడ్పడ్డాయనన్నారు. ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన ఫిట్ ఇండియా నినాదాన్ని జాతీయ ఉద్యమంలా ముందుకు తీసుకుపోవాలన్నారు. సరైన సమయంలో ఆయన ఈ పిలుపునిచ్చారని అన్నారు. దేశానికి మానవ వనరులు గొప్ప వరాలని అంటూ 35 సంవత్సరాలోపు ఉన్నవారు దేశ జనాభాలో 65శాతం ఉన్నారని తెలిపారు. ఆరోగ్యం, చురుకుదనం ఉత్పత్తిపెంచగలిగే యువత దేశానికి ఉందన్నారు. శరీరం, మనస్సు ఫిట్‌గా ఉండడం వల్ల వ్యక్తులు అలర్ట్‌గా ఉండానికే కాదు బలమైన వ్యక్తులుగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. తద్వారా తమ లక్ష్యాలను సాధించడానికి ఉపయోగ పడుతుందన్నారు. హెల్తీ నేషన్‌గా అభివృద్ధి సాధిస్తేనే వెల్తీ (సంపన్న) దేశంగా జాతిని ముందుకు తీసుకుపోయేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## పర్యావరణహిత వినాయక చవితికి ప్రాధాన్యత



సాగర్‌నగర్ : మానవ కార్యకలాపాల కారణంగా దెబ్బతింటున్న ప్రకృతిని పరిరక్షించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యంగా భారతదేశంలో అత్యధిక శాతం ప్రజలు ఆనందంగా జరిపే వినాయక చవితి వేడుకలను ప్రమాదకర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగించకుండా జరపాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మట్టితో తయారయిన వినాయక ప్రతిమలను ఆయన పంపిణీచేశారు. మట్టి ప్రతిమతో, ప్రకృతిలోని అన్ని వృక్ష జాతులతో జరిపే వినాయక చవితి 'ప్రకృతి పరిరక్షణ'కు దోహద పడగలదన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ఇంజనీర్ పి.ప్రసాద్ రావు మాట్లాడుతూ ఆర్భాటం కోసం రంగులతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయిన వినాయక ప్రతిమలు వాడటం వల్ల నిమజ్జనం సమయంతో జలాశయాలు కలుషితం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వి.రాజగోపాల్, పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, డాక్టర్ బి.పద్మావతి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ



విశాఖపట్నం : సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో సి.ఎం.ఆర్. జడ్జి కోర్టు వద్ద 5000 మట్టి గణపతి ప్రతిమలు, వినాయక వ్రతకల్పము మరియు క్లాత్ బ్యాగులు సా. 4.00 గం.కు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఎం.ఆర్. డైరెక్టర్ మావూరి రాజేశ్వరి హాజరై మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషిచేసినట్లయితే బావితరాలకు బంగారు భవిష్యత్తు ఇచ్చినవాళ్ళమవుతాం, రంగులు, రసాయనాలతో కూడిన గణపతులను పూజించటం వలన పర్యావరణం కలుషితమవుతుంది కావున అందరూకూడా మట్టిగణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్నారు.

## జూనియర్ లైన్ మెన్ల నియామక పరీక్షల ఏర్పాట్లు పూర్తి

విశాఖపట్నం: గ్రామ సచివాలయ /వార్డు సచివాలయ నియామకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఎనర్జీ అసిస్టెంట్ల (జూనియర్ లైన్ మేన్ గ్రేడ్-2) నియామకాల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు విశాఖపట్నం సర్కిల్ ఏపీఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీరు టి.వి.సూర్యప్రకాష్ శనివారం తెలిపారు. జూనియర్ లైన్ మేన్ గ్రేడ్-2 పోస్టులను యస్.యెస్.సి, ఐ.టి.ఐ.(ఎలక్ట్రీషియన్) తత్సమాన విద్యార్హతలు కలవారీతో భర్తీ చేస్తున్నామన్నారు. 550 పోస్టులకుగాను మొత్తం 22804 దరఖాస్తులు చేసుకోగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పదవ తరగతి, ఇన్-సర్వీసు వెయిటేజీ మార్కులతో కూడిన అర్హత మార్కుల ఆధారంగా 1:3 నిష్పత్తిలో 1666 మంది అభ్యర్థులకు కాల్ లెటర్లను డౌన్‌లోడ్ నిమిత్తం www.apeasternpower.com వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. 31వ తేదీ వరకు కాల్ లెటర్లను డౌన్‌లోడ్ చేసుకున్న అభ్యర్థులు సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విశాఖపట్నం ప్రహ్లాదపురం దగ్గర విరాట్ నగర్, 33 కెవి సింహాచలం సబ్-స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పరీక్షకేంద్రం వద్ద సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కాల్ లెటర్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జతల అటెస్ట్ చేసిన ధృవీకరణ ప్రతులు, రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. దరఖాస్తులో పొందుపరచిన సమాచారంతో అభ్యర్థుల ధ్రువపత్రాలు సరిపోయినట్లయితే తదుపరి పరీక్షలకు అనుమతిస్తామన్నారు. విద్యుత్ స్తంభం ఎక్కడం, మీటర్ రీడింగ్, సైకిల్ తొక్కడం వంటి పరీక్షలు చీఫ్ ఇంజినీరు పర్యవేక్షణలో జరుపబడతాయని, ఈ మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫర్ల ద్వారా వీడియో చిత్రీకరణ చేయిస్తామన్నారు. అభ్యర్థులు స్థంబాలు ఎక్కేటప్పుడు పొరపాటున జారిపడిన వారికి ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా విద్యుత్ స్థంబాల కిరువైపులా ఏర్పాటు చేసిన ఊకబస్తాలు, గట్టి వలలు, సైకిల్ తొక్కడానికి అనువుగా సైక్లింగ్ ట్రాక్, మీటర్ రీడింగ్ చూడటానికి, సర్టిఫికెట్ల పరిశీలనా కేంద్రాలను ఏర్పాటుచేస్తామన్నారు. పైన పేర్కొన్న పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి యస్.యస్.సి. పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా మరియు సంస్థలో పొరుగు సేవల పద్ధతిలో పనిచేస్తున్నవారికి ఇన్-సర్వీసు వెయిటేజీ మార్కులను కలిపి మెరిట్ ఆధారంగా రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారం నియామక ఉత్తర్వులు ఇవ్వబడతాయని తెలిపారు. గ్రామ,వార్డు సచివాలయ నియామకాల్లో ఎంపిక కాబడిన ఎనర్జీ అసిస్టెంట్లు(జె.ఎల్.ఎం గ్రేడ్-2) అక్టోబర్ 2 నుంచి విధుల్లో చేరవలసి ఉంటుందన్నారు. ఈ నియామక ప్రక్రియలో అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు లోను కావొద్దని, ఏమైనా సందేహాలు వున్నయెడల నోటిఫికేషన్లో పొందుపరచబడిన 0891-2582445, 2853671 ఫోన్ నంబర్లకు కానీ, సర్కిల్ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ సింహాచలం సబ్-స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని శనివారం ఉదయం సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ జూనియర్ లైన్‌మెన్ అభ్యర్థుల భద్రత విషయంలో రాజీపడవద్దని ఆదేశించారని సూపరింటెండెంట్ ఇంజినీరు టి.వి.సూర్యప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ప్రాజెక్ట్ కె.రాజబాపయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ వి.విజయలలిత, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.



*జూనియర్ లైన్ మేన్ గ్రేడ్-2 పరీక్ష కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలనిస్తున్న ఏపిఈపిడిసిఎల్ సి.ఎం.డి నాగలక్ష్మి. ఎస్, డైరెక్టర్ కె.రాజబాపయ్య, సి.జి.ఎం వి.విజయలలిత, ఎస్.ఇ టి.వి.సూర్యప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు.*

## వ్యర్థాల కలయికతో భూగర్భ జలాలు కలుషితం

# నిపుణుల కమిటీ నియామకం

అమరావతి : కడప జిల్లా వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయన్న ఆరోపణలపై సమగ్ర తనిఖీ, అధ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రభుత్వ నిపుణుల కమిటీని నియమించింది. యురేనియం కార్పొరేషన్ వ్యర్థాలు నిల్వచేస్తున్న పాండ్, దాని చుట్టుపక్కల భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయా.. లేదా అన్న విషయంపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. ఇక నిపుణుల కమిటీలో సభ్యులుగా ఎన్‌జీఆర్‌ఐ, జియాలజీ, ఏపీ ప్రభుత్వ భూగర్భ జల విభాగం, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు, ఏపీ మైన్స్ మరియు జియాలజీ విభాగం, రాష్ట్ర వ్యవసాయ శాఖ, తిరుపతి ఐఐటీ నుంచి నిపుణులను నియమించనున్నట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.

ఈ విషయంపై సత్వరమే నివేదిక అందించాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడు రోజుల్లోగా నియామకాలు పూర్తిచేసి... 10 రోజుల్లోగా కమిటీ నివేదిక అందించనుంది. కాగా, యురేనియం కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రమాణాలను పాటించడంలేదని, టెయిల్ పాండ్ నిర్మాణంలో సరైన డిజైన్, ప్రణాళిక లేదంటూ జూన్ 21,2018లో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ కె.బాబురావు కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన బోర్డు సదరు సంస్థకు కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది.

## జీవీఎంసీ రోడ్డు స్థలం కబ్జా కేసులో

# పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- జేసీబీ, లారీలు స్వాధీనం
- ప్రభుత్వం ఆస్తులను కాపాడాలని స్థానికుల ఫిర్యాదు



పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేపడుతున్న స్థానికులు

*బిర్లా జంక్షన్ వద్ద జరిగిన స్థల వివాదంలో హేమ కన్‌స్ట్రక్షన్ మేనేజర్ శంకర్ శెట్టి ఉమామహేశ్వర ఫిర్యాదు మేరకు సనపల బంగార్రాజు, సనపల శ్రీనివాసులు, కళ్యాణ్, చక్రవర్తి , అనిల్ మాధవ్‌పై కేసు నమోదు. కబ్జా స్థలంలో ఉన్న జేసీబీ, లారీ స్వాధీనం చేసుకున్న పోలీసులు*

కంచరపాలెం (క్రైమ్): జీవీఎంసీ 39 వ వార్డు లోని బిర్లా జంక్షన్ సమీపంలో గల బొత్స స్క్వేర్ పక్కన ఉన్నటువంటి జీవీఎంసీ రోడ్ కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించిన కొంతమంది వ్యక్తులను కంచరపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుత మార్కెట్లో భూముల విలువ కోట్ల రూపాయలు చేరడంతో భూ కబ్జాదారుల కన్ను ప్రభుత్వ స్థలాలపై పడ్డాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం బిర్లా జంక్షన్, బొత్స స్క్వేర్, హేమ అబౌట్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం పశ్చిమ భాగాన జీవీఎంసీ రోడ్డు స్థలం ఉంది. ఈ స్థలాన్ని కబ్జా చేయాలని ఎప్పటినుండో కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారు. ఈ తరుణంలో శనివారం ఉదయం స్థలం కబ్జాకు గురవుతుండటంతో స్థానికులు అక్కడికి చేరుకుని అక్కడే పనులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి కంచర పాలెం పోలీసులు చేరుకొని కబ్జాకు పాల్పడు తున్న బంగార్రాజును అదుపులోకి తీసుకొని కబ్జా చేయడానికి ఉపయోగిస్తున్న జేసీబీ, లారీలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానికులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ చేరుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిందిగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కృష్ణారావు నేతృత్వంలో కంచరపాలెం ఎస్సై లోకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జీవీఎంసీ రోడ్ స్థలం కబ్జా విషయం తెలుసు కున్న జీవీఎంసీ జోన్ -4 అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు.

ఆ స్థలానికి సంబందించిన పూర్తి డాక్యుమెంట్‌లను పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు.



సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల నుండి వివరాలను సేకరిస్తున్న పోలీస్ అధికారులు








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com